ఈనాడు ప్రకాశం

సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు

రుణం... అందని ద్రాక్ష 7లో

అమెరికానే చీరాలొచ్చింది 8లో

సైకత కళ... భళా 16లో




ప్రమాదంలో రెండు ముక్కలైన ద్విచక్రవాహనం



మందపల్లి అశోక్



బత్తుల పవన్‌కుమార్



ఆలూరి రాంబాబు



బొబ్బాల కృష్ణమూర్తి

(పాత చిత్రాలు)

బతుకులు చెల్లాచెదురు

- మద్యం మత్తు.. అతివేగం..!
- ఢీకొని తునాతునకలైన ద్విచక్రవాహనాలు
- బాలుడు సహా నలుగురి దుర్మరణం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే:

మద్యం మత్తుకు అతివేగం తోడైంది. ఏకంగా నలుగురి ప్రాణాలను కబళించింది. ఈ ప్రమాదంలో అభంశుభం ఎరుగని పద్నాలుగేళ్ల బాలుడూ తనువు చాలించగా- దుర్ఘటనలో రెండు ద్విచక్ర వాహనాలు తునాతునకలయ్యాయి. ఒళ్లు గగుర్పాటుకు గురయ్యే ఈ దుర్ఘటన కొత్తపట్నం మండలం ఈతముక్కల- సూరారెడ్డిపాలెం రహదారిలోని బకింగ్‌హామ్ కాలువ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ప్రమదంలో ఒంగోలు విజయనగర్ కాలనీకి చెందిన ఇద్దరితో పాటు టంగుటూరు మండలం కందులూరు గ్రామానికి చెందిన మరో ఇద్దరు మృతి చెందారు. ఒంగోలుకే చెందిన మరో యువకుడు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్నాడు.

నిమజ్జనం నుంచి వస్తూ ఇద్దరు.. వెళుతూ ఇద్దరు..

ఒంగోలు ధారావారి తోటకు చెందిన మందపల్లి అశోక్(24), జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో నివసించే బత్తుల పవన్‌కుమార్(14), అదే ప్రాంతానికి చెందిన కుట్టుబోయిన శివశంకర్‌లు వినాయక నిమజ్జనం నిమిత్తం కొత్తపట్నం మండలం మడనూరు సముద్ర తీరానికి వెళ్లారు. నిమజ్జన కార్యక్రమం ముగిసిన తర్వాత తమ ద్విచక్ర వాహనంపై వీరు ముగ్గురూ ఒంగోలుకు బయలుదేరారు. అశోక్ నడుపుతుండగా- పవన్‌కుమార్ మధ్యలో, అతడి వెనుక శివశంకర్ కూర్చున్నారు. టంగుటూరు మండలం కందులూరు గ్రామానికి చెందిన ఆలూరి రాంబాబు(38), బొబ్బాల కృష్ణమూర్తి తమ వాహనంపై స్వగ్రామం నుంచి ఈతముక్కల వైపు వెళుతున్నారు. అత్యంత వేగంగా ఎదురెదురుగా వస్తున్న ఈ రెండు ద్విచక్ర వాహనాలు ఈతముక్కల సమీపంలో బకింగ్‌హామ్ కాలువ వద్ద బలంగా ఢీకొన్నాయి. ప్రమాదం ధాటికి రెండు ద్విచక్ర వాహనాలూ తునాతునకలవగా- వాటిపై ప్రయాణిస్తున్న అయిదుగురు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. మందపల్లి అశోక్ ప్రమాద స్థలంలోనే మృతి చెందగా- అతడి వాహనంపై ఉన్న విద్యార్థి పవన్‌కుమార్, శివకుమార్; రెండో వాహనంపై ఉన్న ఆలూరి రాంబాబు, మిగతా 11లో »




ఆనందం: నవరాత్రుల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథుని విగ్రహాల్లో కొన్ని మూడో రోజు ఆదివారం నిమజ్జనానికి తరలివెళ్లాయి. కొత్తపట్నం, పాకల సముద్ర తీరంలో భక్తులు ఘనంగా స్వామికి వీడ్కోలు పలికారు. దీంతో తీర ప్రాంతం సందడిగా కనిపించింది. 15లో

ప్రయాణంపై అధనం

- బస్సుల్లో ఛార్జీల బాదుడు
- 100 శాతం పెంచిన ప్రైవేటు సంస్థలు
- 50 శాతం భారం మోపుతున్న ఆర్టీసీ

ఒంగోలు కర్నూలురోడ్డు, న్యూస్‌టుడే:

నాలుగు రోజుల పాటు వరస సెలవుల నేపథ్యంలో ప్రైవేటు ట్రావెల్స్, ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలు వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా సొమ్ము చేసుకుంటున్నాయి. ఓ వైపు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేకం పేరిట సర్వీసులను పెంచుతూనే.. మరోవైపు ఛార్జీలను విపరీతంగా పెంచి ప్రయాణికుల నుంచి దర్జాగా అ'ధనం'గా వసూళ్లు చేస్తున్నాయి. వినాయక చవితి సెలవుతో పాటు శని, ఆదివారాలు కలిసి రావడంతో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర దూర ప్రాంతాల్లోని జిల్లావాసులు స్వగ్రామాలకు చేరుకున్నారు. వీరు అక్కడి నుంచి ఇక్కడకు చేరుకునేందుకు వీలుగా సదరు ప్రాంతాల నుంచి ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసిన ప్రైవేటు ట్రావెల్స్, ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలు .. వచ్చిన వారు తిరిగి వెళ్లేందుకు వీలుగా ఆదివారం రాత్రి కూడా కనీస సంఖ్యలోనే మిగతా 11లో »



ఆవిరి: ఇటీవల వానలకు గుండ్లకమ్మ- రామన్న కతువ కట్టలపై నుంచి అలుగు ద్వారా కంభం చెరువుకు నీరొస్తోందని రైతులు ఆనందించేలోపే... వచ్చిన నీరు వచ్చినట్లు తూముల ద్వారా ఇలా వృథాగా పోతుండటంతో అన్నదాతల్లో సంతోషం ఆవిరమవుతోంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటే కాసింతైనా మేలు జరుగుతుంది.

ఆరోగ్యంతో ఆటలు...!

- ధనియాల్లో సల్ఫర్ కలుపుతున్న మిల్లర్లు
- రంగు, అధిక బరువు కోసం అక్రమాలకు బాటలు
- ఉప్పుగుండూరులో వ్యాపారుల నిర్వాకం

ధనియాలు... ప్రతి వంటింట్లోనూ విరివిగా వినియోగించే వస్తువు. ఇంతటి కీలకమైన దనియాలు పండిన తర్వాత నేరుగా వినియోగదారుడికి చేరడం లేదు. రంగు మెరుగవడం, బరువు పెరగడం, పురుగు పట్టకుండా ఉండేందుకు వాటిలో సల్ఫర్ కలుపుతున్నారు. ధనియాల వ్యాపారానికి రాష్ట్రంలోనే పేరొందిన ఉప్పుగుండూరులో మిల్లర్లు చేస్తున్న అకృత్యం ఇది. కేవలం లాభాల కోసం తొక్కుతున్న అడ్డదారిది. పది మిల్లులు.. రోజుకు 20 టన్నుల వ్యాపారం.. రూ. 25 లక్షల లావాదేవీలు.. కానీ, అనుమతులు లేవు. తనిఖీలు ఉండవు. అభ్యంతరాలను పట్టించుకోరు.. అంతా ఆడింటే ఆట.. పాడిందే పాట..

- ఒంగోలు



మిల్లుల వద్ద ఆరబెట్టిన ధనియాలు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులో తొమ్మిది ధనియాల మిల్లులు ఉండగా- తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల్లో సాగైన దనియాలను ఇక్కడి మిల్లర్లు కొనుగోలు చేస్తారు. వాటికి మెరుగులు అద్దే పేరుతో పలు అక్రమాలకు పాల్పడుతూ.. వాటి బరువు పెంచుతూ రంగులు మారుస్తున్నారు. ఒక వారం పాటు తమ వద్ద వివిధ దశలు దాటిన తర్వాత.. వాటిని మళ్లీ విపణికి విక్రయిస్తారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలతో పాటు గుంటూరు, విశాఖపట్టణం ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. ఆ క్రమంలోనే ధనియాల బరువు, రంగు మార్పు, పుచ్చులు రాకుండా ఉండేందుకు గంధకం పొడిని కలుపుతున్నారు. అందు కోసం ఒమ్మెవరం దారిలో ఒకటి, మెట్టగుంట దారిలో మిగిలిన మిల్లులు ఉన్నాయి. ఇళ్ల మధ్య కూడా నాలుగు మిల్లులు ఉన్నాయి. నిజానికి వీటిలో కొన్ని మిల్లులు కేవలం రేకుల షెడ్డు అంటూ అనుమతి తీసుకున్నారు. ఏడాదిన్నర కిందట స్థానిక రైతులు ఈ వ్యవహారంపై ఫిర్యాదులు చేసినా, బేరసారాలతో విషయం పెద్దది కాకుండా చూసుకున్నారు. మళ్లీ ఇటీవల స్థానికులు ధనియాల్లో గంధకం కలుపుతున్న విషయమై ప్రభుత్వ కాల్ సెంటర్ 1100కు ఫిర్యాదు చేశారు. గంధకం వాసన కారణంగా నివాసం ఉండలేక పోతున్నామని, రోగాలు మిగతా 11లో »



వేడి చేసేందుకు ఉపయోగించిన పొయ్యి చుట్టూ గంధకం

ప్రాచీన కావ్యాల్లోనూ సామాజిక చైతన్యం

❖ సృజన వార్షికోత్సవ సభలో పురస్కార గ్రహీత బేతవోలు

అద్దంకి, న్యూస్‌టుడే : ప్రాచీన కావ్యాల్లో సామాజిక అంశాలు కలగలిపిన చైతన్యం ఉందని ప్రఖ్యాత కవి, అవధాని, సాహితీ వేత్త, విమర్శకులు బేతవోలు రామబ్రహ్మం అన్నారు. ఆదివారం అద్దంకిలో పట్టణంలో నిర్వహించిన సాహితీ సంస్థ సృజన 21వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గోపాలరావువీధిలోని వెంకటేశ్వర ఆర్య వైశ్య కల్యాణ మండపం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య) సాహిత్య పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. ఈ సాహితీ సభకు శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఏటా సృజన సాహిత్యసేవకులకు ఇచ్చే ఈ పురస్కారాన్ని, జ్ఞాపికను రామబ్రహ్మంకు అందజేశారు. సన్మాన గ్రహీత రామబ్రహ్మం ఉచిత రీతిన కృతజ్ఞతలు తెలిపారు. 'పురస్కారాలు, అవార్డులు అడిగితే ఇచ్చేవి కావు. ప్రతిభ ఉన్నపుడు వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయి. ప్రాచీన కవిత్వం నన్నయతో ప్రారంభించి నేటి అద్దంకి శ్రీనివాస్ వరకు కొనసాగుతుంది. తొలి తెలుగు పద్యం పుట్టిన గడ్డగా అద్దంకి కీర్తి ప్రతిష్ఠలు ఖండాంతరాల్లో వ్యాప్తి చెందాయి. ఇదే కీర్తిని పది కాలాల పాటు వీరవల్లి సుబ్బారావు లాంటి దాతల ద్వారా నిలిచి ఉండేలా చూసుకోవాలి. అనంతరం పురస్కారాన్ని అందించి ఉచిత రీతిన సత్కరించారు. సాహితీ ప్రియులు సన్నిధానం నరసింహశర్మ, డాక్టర్ భూసురపల్లి వేంకటేశ్వర్లు, గాడేపల్లి దివాకర్‌దత్తు, పాలపర్తి జ్యోతిష్మతి, అనిల్‌కుమారసూరి, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, డీవీఎం. సత్యనారాయణ, ఇలపావులూరి శేషతల్పసాయి తదితరులు పాల్గొన్నారు.



వీరవల్లి సుబ్బారావు పురస్కారం అందుకుంటున్న రామబ్రహ్మం



తొలి పద్యశాసనం వద్ద నివాళి అర్పిస్తున్న సాహితీప్రియులు

భారీ స్కోరుపై కన్నేసిన అనంతపురం

❖ సమష్టిగా సత్తాచాటిన బ్యాట్స్‌మెన్

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ఒంగోలు సీఎస్ఆర్ శర్మ కళాశాల మైదానంలో జరుగుతున్న అండర్-16 క్రికెట్ టోర్నీలో భాగంగా ఆదివారం ఉదయం కర్నూలు- అనంతపురం జట్ల మధ్య గ్రూప్-బి మ్యాచ్ ప్రారంభమైంది. ట్యాస్ గెలిచిన కర్నూలు జట్టు ఫీల్డ్ ఎంచుకోగా- మొదట బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు సమష్టిగా రాణించింది. మొదటిరోజు ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 368 పరుగులు సాధించి భారీ స్కోరుపై కన్నేసింది. అద్భుత బ్యాటింగ్ ప్రతిభతో బి.యోగానంద 86 పరుగులతో రాణించాడు. ఈ జట్టులోని మిగిలిన బ్యాట్స్‌మెన్ పి.అర్జున్ టెండుల్కర్ 49, ఎం.కె.దత్తరెడ్డి 48, బి.వినయ్ 48, టి.మహేష్‌రెడ్డి 30 పరుగులతో రాణించారు. అనంతపురం జట్టు భారీ స్కోరులో కమల్ కీలక పాత్ర పోషించి.. 77 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కర్నూలు జట్టు బౌలర్లలో సునీల్‌కుమార్ 85 పరుగులిచ్చి నాలుగు వికెట్లు సాధించాడు. ఎం.నయీముల్లా, ఫరూక్ చెరో వికెట్ దక్కించుకున్నారు. బ్యాటింగ్‌లో ఇప్పటికే సత్తాచాటిన కమల్ క్రీజులో ఉండటంతో అనంతపురం జట్టు రెండో రోజు మరింత భారీ స్కోరు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతకు ముందు వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం కాగా- తొలి రోజు 81 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది.



బ్యాటింగ్ చేస్తున్న అనంతపురం జట్టు



బి.యోగానంద (86)



కమల్ (77) నాటౌట్

31న జడ్పీ సీఈవో బాధ్యతల స్వీకరణ!

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా ప్రజా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమితులైన టి.కైలాష్ గిరీశ్వర్ ఈ నెల 31న బాధ్యతలు స్వీకరించనున్నారు. జడ్పీ నూతన సీఈవోగా ఈయనను ఇటీవల ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కైలాష్ గిరీశ్వర్ సామర్లకోట ఎక్స్‌టెన్షన్ శిక్షణ కేంద్రం ప్రధానాచార్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సోమవారం అక్కడి నుంచి రిలీవ్ కానున్నారు. అనంతరం 31న ఒంగోలులో జడ్పీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పనుల్లో నిర్లక్ష్యం.. వాహనదారులకు శాపం

☛ ప్రమాదాలకు గురవుతున్న వైనం ☛ నిలిచిపోయిన చీమకుర్తి- దర్శి రహదారి పనులు



నాసిరకంగా నిర్మిస్తున్న సీసీ రహదారి



ఇరవై రోజులుగా పూర్తవని రహదారి నిర్మాణం



సీసీ రహదారిపై తొలగించని మట్టి రాశులు

గుంటిగంగ(తాళ్లూరు), న్యూస్‌టుడే:

పక్కాగా తారు రహదారి ఏర్పాటవుతుందని ఆ ప్రాంత ప్రజలు భావించారు. దశాబ్దాలకాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు మోక్షం లభిస్తుండడంతో ప్రజలు సంతోషించారు. కానీ ప్రణాళిక ప్రకారం పనులు జరుగక ప్రజలు పలు విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పరిస్థితులు తాళ్లూరు మండలం శివారు ప్రాంతమైన గుంటిగంగ నుంచి దర్శి మండలంలోని బొట్లపాలెం వరకూ జరుగుతున్న రహదారి విస్తరణ పనులకు సంబంధించినవి.

● చీమకుర్తి-దర్శి ప్రధాన రహదారిలో దాదాపు పదిహేను కి.మీ. మేరకు రహదారిని రెండు లైన్ల తారు రహదారిగా అభివృద్ధి చేసేందుకుగాను ర.భ. శాఖ నుంచి రూ.19 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయి. దాదాపు అయిదారు నెలల క్రితం అప్పటి ర.భ.శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు శిద్దా రాఘవరావు ప్రత్యేక కృషితో ఆ నిధులు మంజూరు చేశారు. చీమకుర్తికి చెందిన సాయినాధా కన్‌స్ట్రక్షన్స్ వారు టెండరు దక్కించుకున్న వెంటనే పనులు ప్రారంభించారు. అయితే తారురోడ్డుతోపాటు తూర్పుగంగవరం, గుంటిగంగ, బెల్లంకొండవారిపాలెం, దోసకాయలపాడు గ్రామాల్లో సీసీ రహదారులను నిర్మింపజేస్తున్నారు. అంతేగాకుండా గతంలో ఉన్న కల్వర్టుల స్థానంలో కొత్త కల్వర్టులను నిర్మించేందుకు పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా సీసీ రహదారుల నిర్మాణంతో తీవ్ర అవరోధాలు ఎదురవుతున్నాయి. గుంటిగంగకు ప్రతి ఆదివారం వెయ్యిమందికిపైగా భక్తులు వస్తుంటారు. ఈ ప్రాంతంలో సీసీ రహదారి నిర్మాణంతో అవస్థలు పడుతున్నారు.



రహదారి పక్కన బాగు చేయని దృశ్యం

కానీ రహదారి నిర్మాణం పూర్తిచేసిన తర్వాత 21 రోజులపాటు నీరు క్యూరింగ్ చేయించారు. నీటి నిల్వకోసం ఏర్పాటు చేసిన మట్టి కట్టలను సక్రమంగా తొలగించలేదు. దీంతో వాహనాలు జారిపడి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సీసీ రహదారుల నిర్మాణంలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారుల నిర్మాణాలు పూర్తి చేయించినా ఇప్పటికీ బెర్మలు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు ఎదురెదురు వచ్చినా తొలగిపోయే వీల్లేని పరిస్థితి. వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు సంభవించిన దాఖలాలు ఉన్నాయి. గుంటిగంగ సమీపంలో కల్వర్టుల నిర్మాణంతో పక్కగా వేసిన రహదారిపై రాకపోకలకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు సత్వర చర్యలు చేపట్టి ప్రమాదాలకు తావులేకుండా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' స్థానిక ఏఈ ఎస్కే. రఫీని సంప్రదించగా ప్రమాదాలకు తావు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు.

రైల్వే స్టేషన్‌లో సైకో వీరంగం

● జీఆర్పీ కానిస్టేబుల్‌కు గాయాలు



సైకోను అదుపులోకి తీసుకుంటున్న ప్రయాణికులు

సింగరాయకొండ, న్యూస్‌టుడే: సైకో వీరంగం సృష్టించడంతో పలువురు ప్రయాణికులతోపాటు జీఆర్పీ కానిస్టేబుల్‌కు గాయాలైన సంఘటన సింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో ఆదివారం చోటుచేసుకుంది. జీఆర్పీ కానిస్టేబుల్ రామారావు తెలిపిన వివరాలు ప్రకారం.. ఓ అపరిచిత యువకుడు పూరి- ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ తోటి ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తూ సింగరాయకొండ రైల్వే స్టేషన్‌లో దిగాడు. ఆ తర్వాత కూడా కర్ర చేతబట్టుకొని ప్లాట్‌ఫాంపై గందరగోళం సృష్టించాడు. దీంతో అక్కడ ఉన్నవారు జీఆర్పీ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ప్రయాణికులతో కలిసి అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నించగా తెలుగు తప్ప వేరే అయిదు భాషలు మాట్లాడుతున్నాడు. వివరాలు మాత్రం వెల్లడించలేదు. దీంతో సైకోను స్థానిక సిబ్బంది ఒంగోలు జీఆర్పీ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు.

నల్లమల రహదారిలో కూలిన చెట్టు

రాకపోకలకు అంతరాయం

కృష్ణంశెట్టిపల్లె (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె పంచాయతీ దిగువమెట్ట గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత గిద్దలూరు - నంద్యాల రహదారికి అడ్డంగా భారీ చెట్టు విరిగి పడటంతో వాహన రాకపోలకు స్తంభించాయి. రాత్రి ఒంటి గంట నుంచి నల్లమల రహదారి మధ్యలో వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానికులు గిద్దలూరు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ కె.మల్లికార్జున తమ సిబ్బందితో అక్కడికి యంత్రాన్ని తీసుకెళ్లారు. రహదారికి అడ్డంగా పడిన చెట్టును తొలగించి వేశారు. ఆదివారం ఉదయం ఆరు గంటలకు రాకపోకలను పునరుద్ధరించారు.

ఉసురు తీసిన ఈత సరదా

● నీటి కుంటలో పడి బాలుడి మృతి

బోయలపల్లె(యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: ఈతకు వెళ్లి నీటికుంటలో దిగి బాలుడు మృతిచెందిన దుర్ఘటన యర్రగొండపాలెం మండలంలోని చిన్నబోయలపల్లె గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నబోయలపల్లెకు చెందిన దుగ్గినేని ఆంజనేయులు, సరోజ దంపతుల కుమారుడు వెంకట సాయి(12). వై.పాలెంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో సాయంత్రం వేళ స్నేహితులతో కలిసి గ్రామానికి సమీపంలో ఉన్న వాగులోకి ఈతకు వెళ్లాడు. లోతు ఎక్కువగా ఉండడంతో కుంటలో పడి మృత్యువాత పడ్డాడు. పక్కనున్న స్నేహితులు భయాందోళనతో పెద్దలకు చెప్పకుండా అక్కడే ఉండిపోయారు. అటుగా వెళ్తున్న కొందరు చిన్నారులను గట్టిగా ప్రశ్నించడంతో విషయం తెలిపారు. గట్టుపై దుస్తులు, చెప్పులు ఉండడంతో బాలుడు మునిగిపోయాడని గుర్తించి తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. వెంటనే కుంట వద్దకు వచ్చి చేరుకుని గాలించి మృతదేహాన్ని వెలికితీశారు.



బాలుడి మృతదేహం

అప్పటివరకు కళ్లముందు తిరుగుతున్న కొడుకు హఠాత్తుగా మృత్యువు పాలవడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై రఫీఉద్దీన్ తెలిపారు.

లారీ చోదకుడి నిర్లక్ష్యం... యువకుడి దుర్మరణం

● మృతుడు హరియాణా వాసి



బిలాల్ మృతదేహం

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: ఓ లారీ చోదకుడి నిర్లక్ష్యం వల్ల ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై అజయ్‌బాబు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హరియాణాకు చెందిన జమ్‌హెద్, బిలాల్ (30) సోదరులు శనగల లోడు నిమిత్తం ఉప్పుగుండూరు ఒమ్మెవరం రోడ్డులోని మాదాసు రాంబాబు గోదాముకు వచ్చారు. లారీలో లోడు నింపుకుని శనివారం అర్ధరాత్రి దాటాక మూడు గంటల సమయంలో బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో లారీ ముందరి అద్దాలను బిలాల్ శుభ్రం చేస్తున్నాడు. అదే సమయంలో నెల్లూరుకు చెందిన మరో లారీ చోదకుడు తన వాహనాన్ని... నిర్లక్ష్యంగా వెనక్కు మళ్లించాడు. దీంతో రెండు లారీల మధ్య బిలాల్ ఇరుక్కుపోయాడు. తీవ్రంగా గాయపడ్డ ఆయనను ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం చనిపోయాడు. ప్రమాదానికి కారణమైన లారీ చోదకుడు పరారీలో ఉన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి



సుబ్బారెడ్డి మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

కుంచేపల్లి (పొదిలి గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురై ఓ కౌలురైతు మృతి చెందాడు. పొదిలి మండలం మల్లవరంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... కుంచేపల్లి గ్రామానికి చెందిన పేరం సుబ్బారెడ్డి (34) మల్లవరంలో ఏడు ఎకరాల భూమిని కౌలుకి తీసుకున్నారు. అందులో వరి నాటేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ బోరుకు విద్యుత్తు సరఫరా జరిగే తీగలను సరిచేసేందుకు శనివారం సాయంత్రం వ్యవసాయ భూమి వద్దకు వెళ్లారు. విద్యుత్తు సరఫరా లేకపోవడంతో తీగలు సరిచేసే ప్రయత్నం చేశారు. అదే సమయంలో కరెంటు రావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి ఆయన ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురై... తెలిసిన వారిని వాకబు చేశారు. ఆచూకీ తెలియలేదు. దీంతో ఆయన మేనమామ బాదం వీరారెడ్డి ఆదివారం ఉదయం ఆరు గంటల సమయంలో కౌలు భూమి వద్దకు వచ్చారు. విగతజీవిగా పడి ఉన్న సుబ్బారెడ్డిని చూసి కుప్పకూలిపోయారు. కొద్దిసేపటికి తేరుకుని... కుటుంబసభ్యులకు విషయం తెలియజేశారు. సుబ్బారెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బారావు తెలిపారు.

జ్వరంతో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి



మృతి చెందిన భారతి

కేశవరప్పాడు (కారంచేడు) న్యూస్‌టుడే: జ్వరంతో చిన్నారి మృతి చెందిన ఘటన కారంచేడు మండలం కేశవరప్పాడులో ఆందోళన కలిగించింది. గ్రామానికి చెందిన టి.భారతి (6)కి జ్వరం రావడంతో ఆదివారం చీరాల ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఫిట్స్ వస్తుండడంతో గుంటూరు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. గుంటూరు తరలిస్తుండడంతో మార్గమధ్యలో చిన్నారి మృతి చెందింది. మృతదేహాన్ని కేశవరప్పాడు తీసుకొచ్చారు. ఒకటో తరగతి చదువుతున్న కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు చిరుమల భారతి, అచ్చయ్య, బంధువులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

అత్తపై కోడలి దాడి

తోటవారిపాలెం(చీరాల పట్టణం), న్యూస్‌టుడే: భార్యభర్తల మధ్య గొడవల కారణంగా అత్తపై కోడలితోపాటు ఈమె తల్లి దాడిచేసి గాయపరచిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం .. చినగంజాంకు చెందిన లక్ష్మికి తోటవారిపాలేనికి చెందిన రామలింగేశ్వరరావుకు ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో కొంతకాలంగా వీరిద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం లక్ష్మి తన మేనమామ వర్ధంతి కార్యక్రమానికి తల్లితో సహా హాజరైంది. కార్యక్రమం అనంతరం వీరిద్దరూ రామలింగేశ్వరరావు ఇంటికి వచ్చారు. అయితే ఈ సమయంలో భర్త లేకపోగా, అత్త లీలావతి తారసపడింది. ఈమెతో లక్ష్మి, ఆమె తల్లి గొడవపెట్టుకుని దాడిచేసి గాయపరిచారు. బాధితురాలు చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చేరగా లీలావతి నుంచి అవుట్‌పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసుకున్నారు.

గిద్దలూరు



బేస్తవారపేట : నిమజ్జనానికి సింగరపల్లి వినాయకుడు



కొమరోలులో...



రాచర్ల : సమదుస్తులు ధరించి నిమజ్జనానికి గణపతి తరలింపు



అర్ధవీడు : నాగులవరంలో...



గిద్దలూరు పట్టణం : పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఉట్టికొట్టు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గేయ చరితాయ..
గాయకా వరాయ ధీమహి!

☛ మూడోరోజు ఘనంగా గణపతి నిమజ్జనాలు

భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలకు మూడు రోజులపాటు పూజలు చేసిన గిద్దలూరు నియోజకవర్గ భక్తులు సమీప జలవనరుల్లో ఆదివారం నిమజ్జనం చేశారు. వినాయక చవితి సందర్భంగా గురువారం రాత్రే పందిళ్లకు వాటిని చేర్చిన నిర్వాహకులు, భక్తులు శుక్ర, శని, ఆదివారాల్లో ఉత్సవాలు నిర్వహించారు. విగ్రహాన్ని ఊరేగించారు. మూడో రోజు కావడంతో పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించి, మేళతాళాలు, బాణ సంచా కాల్పుల మధ్య చిందులు వేస్తూ చెరువులకు తరలించారు. రంగులు చల్లుకుంటూ, గణపతి మొప్ప మోరియా, జైజై గణేషా అంటూ తన్మయత్వంతో ఊరేగించారు.

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు రేడియోబావి కూడలిలోని నవవస్త్రగణపతి వద్ద నిమజ్జన వేడుకల్లో ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి ఉట్టికొట్టు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగర పంచాయతీలోని పాండురంగారెడ్డినగర్, ఆటోనగర్, ముత్రాసువీధి, డ్రైవర్స్ యూనియన్, శర్మవీధి, గర్రెవారి వీధి, కొప్పువారివీధి, శ్రీనివాసమహల్ వీధి, కోటగడ్డ వీధి, రాజస్థాన్ హోటల్‌వీధి, రాచర్ల రహదారిలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం, ఎస్టీకాలనీ, గణేష్‌నగర్, లక్ష్మీ నరసింహస్వామి కొండ ప్రాంతాల్లో విగ్రహాలను ప్రత్యేక వాహనాలపై అలంకరించి గ్రామోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. మండలంలోని ముండ్లపాడు, సంజీవరాయునిపేట, పొదలకుంటపల్లె, నరవ, కృష్ణంశెట్టిపల్లె, కె.బైనపల్లె, అంబవరం, జయరాంపురం, కొత్తకోట, తాళ్ల పల్లె, ఉయ్యాలవాడ, గడికోట గ్రామాల్లో వినాయకస్వామి విగ్రహాలను కంచిపల్లె రంగారెడ్డి చెరువులో నిమజ్జనం చేశారు. భక్తులకు కంచిపల్లె మాజీ సర్పంచి దప్పిలి శ్రీనివాసరెడ్డి భోజన సదుపాయం సమకూర్చారు.

తురిమెళ్ల (కంభం) : మండలంలోని తురిమెళ్ల లింగాపురం గ్రామాల్లో నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ప్రధాన కూడళ్లలోని విగ్రహాలను ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. గుండ్లకమ్మ వాగులో నిమజ్జనం చేశారు.

బేస్తవారపేట : ఎస్టీ, బీసీ, టైలర్స్ కాలనీలు, రెడ్డినగర్, పాపాయిపల్లి, జంక్షన్, తేరు బజారు తదితర ప్రాంత వినాయక విగ్రహాలను రాచర్ల మండలంలోని సురభేశ్వర కోన, రామన్న కతువ ప్రాంతాల్లోని గుండ్లకమ్మ వాగులో నిమజ్జనం చేశారు. అధిక సంఖ్యలో మహిళలు నిమజ్జనానికి వెళ్లారు.

చినగానిపల్లి (రాచర్ల) : ఆదివారం ఆకవీడు, చోళ్లవీడు, రాచర్ల, కాలువపల్లి, అనుములపల్లి గ్రామాల్లో గణేష్ విగ్రహాలను ట్రాక్టర్లు, మినీ లారీలు, ఆటోల్లో గ్రామోత్సవం నిర్వహించారు. గుండ్లబ్రహ్మేశ్వర జలాశయం, రాచర్ల చెరువు, ఆయాగ్రామాల పరిధిలోని నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు. జలాశయం వద్ద ఎస్ఐ నాగశ్రీను, మరో 30 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆకవీడు సర్పంచి సూరా రామలక్ష్మమ్మ, చోళ్లవీడు సర్పంచి ముత్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

భోజన ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే


మండలంలోని గుండ్లబ్రహ్మేశ్వర జలాశయం (రామన్నకత్తువ) వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం చేసేందుకు ఎం. అశోక్‌రెడ్డి గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఆదివారం రాత్రి 7 గంటల వరకు 20 విగ్రహాలు, శనివారం సుమారు 60 విగ్రహాలు నిమజ్జనం చేశారు. జలాశయం చుట్టూ బారికేడ్లు, రాత్రులు ఇబ్బందులు లేకుండా ఫోకస్ లైట్లు ఏర్పాటు చేయించారు. భక్తులందరికీ భోజనం, నీటి సదుపాయం కల్పించారు.

రాచర్ల : రాచర్లలోని రెండు వినాయక పందిళ్లలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఐవీరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకాపా నాయకులు పి.జప్రుల్లాఖాన్, డి.కాశిరెడ్డి, జి. గోపాల్, ఎస్.శాయిలు, ఎలిశమ్మ, వై. పాపాయ్య, నాయుడు ఐవీరెడ్డి యువసేన తదితరులు పాల్గొన్నారు.

కొమరోలు : గ్రామాల కూడళ్లలో నిలిపిన గణపతి విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. ట్రాక్టర్లు, ఆటోల్లో ఉంచి బాణసంచా కాలుస్తూ మంగళ వాయిద్యాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. వీటిని, భక్తులు తమ ఇళ్లలోని మట్టి వినాయక విగ్రహాలను దామెర్ల చెరువులో నిమజ్జనం చేశారు.

నాగుల వరం (అర్ధవీడు) : నాగులవరం, కొత్తూరు, బోగోలు, పాపినేనిపల్లి లోయ గ్రామాల్లో ఆదివారం వినాయక విగ్రహాలను మేళతాళాలతో ఊరేగించారు. కంభం చెరువులో నిమజ్జనం చేశారు. లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. భక్తులకు కమిటీ పెద్దలు, యువకులు అన్నదానం చేశారు. ఎస్సై కోటయ్య బందోబస్తు నిర్వహించారు.

రాజుపాలెం (కొమరోలు గ్రామీణం) : కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో 32 విగ్రహాలు ఏర్పాటు చేయగా ఆదివారం మూడోరోజు 31 విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. రాజుపాలెం, అల్లినగరం, పుల్లారెడ్డిపల్లె, చింతలపల్లె, ద్వారకచెర్ల, నల్లగుంట్ల, రెడ్డిచెర్ల, పోసుపల్లెల్లో విగ్రహాలను ఆదివారం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. నల్లగుంట్ల పంచాయతీ అయ్యవారిపల్లెలో లడ్డూను రూ.20 వేలకు అదే గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కైవసం చేసుకున్నారు. అల్లినగరంలో రూ.6వేలకు బొమ్మన నారాయణ దక్కించుకున్నారు.



రాచర్ల : జలాశయం వద్ద నిమజ్జన కోలాహలం



గిద్దలూరు పట్టణం : నిమజ్జనానికి రాజస్థాన్‌వీధి విగ్రహం



రాచర్ల : పూజల్లో పాల్గొన్న ఐవీరెడ్డి



గిద్దలూరు పట్టణం : ముండ్లపాడుల గ్రామోత్సవం



కొమరోలు గ్రామీణం : రాజుపాలెంలో...



బేస్తవారపేట : నిమజ్జనానికి బీసీ కాలనీ వినాయకుడు

రూ. 95 వేలు పలికిన లడ్డూ

పలుగుంటిపల్లి (రాచర్ల) న్యూస్‌టుడే : వినాయకచవితి సందర్భంగా పలుగుంటిపల్లి వినాయక పందిరిలో లడ్డూ ప్రసాదం రూ.95,200 పలికింది. గ్రామానికి చెందిన కొమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (బుజ్జి) ఈ లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు. ఆకవీడు బ్రహ్మంగారి గుడి సమీప పందిరిలో లడ్డూను ఆకవీడుకు చెందిన సూరా ఉద్దండిగారి చెన్నారెడ్డి రూ.20,500లకు, రామయోగితాత గుడి సమీప విగ్రహం వద్ద దుగ్గా వెంకటరామిరెడ్డి రూ.16,500 లకు, శివాలయం వద్ద పందిరిలో లడ్డూను సతికెల సుబ్బయ్య రూ.20వేలకు, రాచర్ల పెద్ద పీర్లచావిడి సమీప వినాయకుని వద్ద 10 కిలోల లడ్డూను మండ్లా వెంకటరమేష్‌బాబు రూ.15వేలకు దక్కించుకున్నారు. రాచర్లలో గ్రంథాలయం పక్కన పందిరిలో గణపతి లడ్డూనూ గ్రామానికి చెందిన అల్లం శేఖర్ రూ.30వేలకు, రాచర్ల బీసీకాలనీలో లడ్డూను హోమ్‌గార్డ్ శ్రీనివాసులు రూ.22వేలకు దక్కించుకున్నారు.

కొమరోలు : కొమరోలు వినాయక గుడి ఆవరణలోని పందిరిలో లడ్డూను స్థానిక ఫ్రెండ్స్ టీం సభ్యులు సీహెచ్ శ్రీనివాసచౌదరి, ఎం.రమణయ్య, ఎన్.కృష్ణయ్య, పి. వెంకటేశ్వర్లు, రామ్మోహన్‌రెడ్డి రూ.35 వేలకు దక్కించుకున్నారు.

రూ. 43 వేలకు...

సింగరపల్లి (బేస్తవారపేట), న్యూస్‌టుడే : సింగరపల్లిలో ఏర్పాటు చేసిన వినాయకుని చేతిలోని లడ్డు రూ. 43 వేలు పలికింది. గ్రామానికి చెందిన బియ్యాల శివయ్య వేలంలో దీన్ని పొందారు. గ్రామ యువత ఉత్సాహంగా మేళతాళాలతో స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. సమీప వాగులో నిమజ్జనం చేశారు. బేస్తవారపేట బీసీ కాలనీలోని గణపతి చేతిలోని లడ్డూ రూ. 12 వేల ధర పలికింది.



లడ్డును దక్కించుకున్న భక్తుడు

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర– అర్జున్‌రెడ్డి, నటరాజ్– జయ జానకి నాయక, కృష్ణ– ఆనందో బ్రహ్మ, శ్రీనివాస– వివేకం, **బేస్తవారపేట** : కళ్యాణి - వివేకం, ఊర్వశి - ఆనందో బ్రహ్మ **కంభం**: వెంకటేశ్వర: వివేకం, స్టార్: వీఐపీ-2, విక్టరీ: జయ జానకి నాయక

ఆటో బోల్తా : ముగ్గురికి గాయాలు

అర్ధవీడు, న్యూస్‌టుడే : ఆటో బోల్తాపడి ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం నాగులవరం గ్రామ సమీపంలోని రహదారిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మాగుటూరు గ్రామానికి చెందిన ఆటోలో వినాయకుడి విగ్రహాన్ని కంభం చెరువులో నిమజ్జనం చేసి తిరిగి వస్తున్నారు. నాగులవరం దాటిన తరువాత రహదారిలో ఆటో రోడ్డు కిందకు దిగి ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న మహేష్, వికాస్, నల్లబోతుల వెంకటయ్యకు తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల, పోలీసుల చొరవతో క్షతగాత్రులను ప్రయివేటు వాహనంలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై ఎస్సై కోటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండేళ్ల కాలానికి జీవం



అర్ధవీడు : నాగులవరం పొలాల్లో నిలిచిన వాననీరు



అర్ధవీడు : నీట మునిగిన పాపినేనిపల్లి అటవీశాఖ చెక్ పోస్టు



అర్ధవీడు : తులారాం కతువ వద్దకు చేరుతున్న జంపలేరు వరదనీరు



బేస్తవారపేట : ఆశాజనకంగా కొర్రపైరు



బేస్తవారపేట : పంటకుంటలోకి చేరిన నీరు



రాచర్ల : నీటితో నిండిన పొలాలు

అర్ధవీడు, న్యూస్‌టుడే : మండల పరిధిలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షాలకు వాగులు వంకలు పొంగాయి. వీధులు జలమయం కావడంతో పాటు రెండేళ్ల కాలంలో ఇంతటి మెండైన వర్షం మండల పరిధిలో ఇప్పటి వరకు కురవలేదని రైతులు సంతోష వ్యక్తం చేశారు. నల్లమల అడవి చుట్టు పక్కల కురిసిన వర్షానికి జంపలేరుకు వరదనీరు ప్రవహించింది. తులారాం కతువ వరకూ మోస్తారుగా ప్రవహించింది. అర్ధవీడు చెరువుతో పాటు నాయిని చెరువుకు నీరు చేరుతుంది. పాపినేనిపల్లి, నాగులవరం, కాకర్ల, తదితర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు వర్షం నీరు నిలిచి బాటసారులకు, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పాపినేనిపల్లి దగ్గరలోని జంపలేరు కింద ఉన్న ఎర్రవంకకు వరదనీరు రావడంతో అటవీశాఖ చెక్‌పోస్టు నీట మునిగింది. బొల్లుపలి రహదారిపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగించింది. రైతులు సాగుచేసిన పత్తి, కంది, ఆముదాలు, కొర్ర పంటలకు ఈ వర్షం ప్రయోజనకరమని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

ఊపిరి పోసుకున్న పంటలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే : మండలంలో శుక్రవారం కురిసిన వర్షానికి సాగులో ఉన్న పైర్లు జీవం పోసుకున్నాయి. వాడు దశకు చేరిన పంటలకు వాన ఎంతో ఊరటనిచ్చింది. అన్ని రకాల పంటలు కళకళలాడుతున్నాయి. సింగరపల్లి, గలిజేరుగుళ్ల, కోనపల్లి, బార్లకుంట, బాలీశ్వరాపురం తదితర ప్రాంతాల్లో సజ్జ, కొర్ర, మొక్కజొన్న, నువ్వు, ఆముదం తదితర పంటలు ఏపుగా పెరిగాయి. ఇవి ఎండిపోతాయన్న దశలో ఆ ప్రాంతాల్లో మంచి వాన పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంటకుంటల్లోకి నీరు చేరింది. అక్కడక్కడా బోర్ల కింద వరినాట్లు వేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మిరప నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక టైలర్స్ కాలనీలోని కొన్ని ఇళ్లలోకి వాన నీరు చేరింది. సైడు కాలువలు సక్రమంగా లేకే ఈ దుస్థితని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

పొలాల్లోకి చేరిన నీరు

చోళ్లవీడు (రాచర్ల) న్యూస్‌టుడే : ఈ నెల మొదటి వారంలో మండలంలోను, నల్లమలలోనూ కురిసిన వర్షానికి చెరువు కాల్వ కట్టలు తెగిపోగా రైతులు బాగు చేసుకున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువు సప్లయ్‌చానల్ గుండ్లబ్రహ్మేశ్వర జలాశయం సమీపంలో తెగిపోయింది. దీంతో సప్లయ్ చానల్‌కు సరఫరా జరిగే నీటిలో సగం గుండ్లకమ్మలోనికి చేరుతుంది. రాచర్ల పరిసరాల్లో మిరప, పత్తి పొలాల్లోకి నీరు చేరింది. రాచర్ల చెరువుకు నాలుగేళ్ల తరువాత కొద్దిగా నీరు చేరింది.

కోటా సత్యమాంబదేవికి పూజలు

బేస్తవారపేట : మండల పరిధి గొట్టిమిండ్ల సమీప కోటా సత్యమాంబదేవి అమ్మవారం ఆదివారం లక్ష్మీదేవి అలంకరణలో భక్తులు దర్శనమిచ్చారు. అమ్మకు బోనాలు, పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చనలు నిర్వహించారు. కుంకుమ బండ్లు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. కోటా సత్యమాంబ నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగింది. ఆలయ సమీప పుట్ట వద్ద మహిళలు పూజలు చేశారు. శ్రీచక్రానికి పూజలు చేశారు. కంభం, గిద్దలూరు, బేస్తవారపేట, నంద్యాల తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారు. వాహన పూజలు చేశారు



అలంకరణలో అమ్మవారు

డీడీటీ పిచికారీ

ఫారం (రాచర్ల), న్యూస్‌టుడే : రాచర్ల ఫారం సమీపంలోని బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో ఆదివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలో దోమలు పెరగకుండా డీడీటీ పిచికారీ చేయించారు. విద్యార్థులకు డెంగీ, మలేరియా జ్వరాలు రాకుండా హోమియో మందులను విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ఏఎన్ఎం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై విచారణ

నల్లగుంట్ల (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే : నల్లగుంట్ల ఎస్సీ పాలెంలోని 375 సర్వే నెంబర్‌లో 35 సెంట్ల పోరంబోకును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంపై ఆదివారం స్థానిక రెవిన్యూ అధికారులు విచారణ నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు 40 ఏళ్ల క్రితం ఉన్న ఉప్పు నీటి బావిని ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టినట్లు అదే గ్రామానికి చెందిన గుడిపాటి ప్రదీప్ కుమార్ ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక సర్వేయర్ ఎం.ఆంజనేయులు, వీఆర్వో మస్తానయ్య, లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించారు. హద్దులు గుర్తించారు. ఆక్రమణలకు గురైన భూమిలో ప్రభుత్వ పథకాల కింద గృహ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించారు. మిగిలిన భూమిలో దిబ్బలు వేసుకోగా, ఈ భూమిని గ్రామానికి కేటాయించిన అంగన్‌వాడీ కేంద్రం నూతన భవన నిర్మాణానికి కేటాయించినట్లు వీఆర్వో తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్వో మస్తానయ్య మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం విచారణ నిర్వహించామని, నివేదికను తహసీల్దారుకు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామంలోని 25 మంది భూమి లేని నిరుపేద ఎస్సీలకు భూమి కొనుగోలు పథకం కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిని విచారించినట్లు తెలిపారు.

ఈనాడు మీ తోడు




మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

గిద్దలూరు పట్టణం	80085 74135
రాచర్ల	80085 74136
కొమరోలు	80085 74137
కొమరోలు గ్రామీణం	8008574138
కంభం	8008574141
బేస్తవారపేట	8008632343
అర్ధవీడు	9652372246

కొమరోలు, న్యూస్‌టుడే:



సమస్య : కొమరోలు హిందూ శ్మశానవాటికలోని ఏకైక చేతిపంపు ఇటీవల మరమ్మతుకు గురైంది. గ్రామానికి దూరంగా ఉండడం, చుట్టుపక్కల ఇతర బోర్లు లేనందున అంత్యక్రియలు, దహన సంస్కారాలకు ఇక్కడకు వచ్చే వారు ఈ బోరుపైనే ఆధారపడుతున్నారు. అది పనిచేసే వరకు ఆయా అవసరాల కోసం ట్యాంకరు ద్వారా నీరు సరఫరా చేయాల్సి వస్తోంది.

–రమణయ్య, స్థానికుడు.

సమాధానం : ఆ చేతి పంప్‌కు వెంటనే మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తాను.

–నారాయణరెడ్డి, మండల బోరు మెకానిక్, కొమరోలు

గ్యాస్ సమాచారం

గిద్దలూరు: విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 26న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. ● శ్రీరామ భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 26న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.


అర్ధవీడు: జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 26 వరకూ నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు.

బేస్తవారపేట : అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 23 వరకు నమోదు చేసుకున్న వారికి సోమవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు.

కంభం: స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈనెల 22 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.

కంభం చెరువుకు చేరుతున్న వరదనీరు

కంభం, న్యూస్‌టుడే : నల్లమల అటవీ ప్రాంతంలో గురు, శుక్రవారాల్లో కురిసిన భారీ వర్షానికి గుండ్లకమ్మ వాగు ఉప్పొంగి వరదనీరు కంభం చెరువుకు చేరింది. వచ్చింది వచ్చినట్లే తూముల గుండా బయటకు వృథాగా పోతోంది. గుండ్లకమ్మ వాగుపై నిర్మించిన రామన్న కతువ కట్టల మేర నీరు చేరగా మిగిలిన (ఓవర్‌ఫ్లో) నీరు అలుగు మార్గంలో వచ్చే నీరు కంభం చెరువుకు చేరుతోంది. ఈ చెరువు లీకేజీలను అరికట్టే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలకుల ఇంజనీర్ల బృందం రెండుసార్లు సందర్శించినా నేటికి చర్యల్లేవు. ఈ వర్షాధార చెరువే ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు సాగునీరు, తాగునీటిని అందిస్తుంది. దీన్ని నిర్మించి సుమారు 600 ఏళ్లు పూర్తిస్థాయిలో నిండింది 11సార్లే. ఆదివారం సెలవు కావడం, కొత్త నీరు చెరువుకు చేరడంతో పిల్లలు, పెద్దలు కుటుంబ సభ్యులతో కలిసి చెరువులోకి చేరుతున్న నీటిలో సరదాగా ఆడుకుంటూ గడిపారు. దీంతో నీటితోనే కాకుండా రంగురంగుల దుస్తులు ధరించిన సందర్శకులతో చెరువు కొత్తకళ సంతరించుకుంది.



వరదనీటితో కళకళలాడుతున్న కంభం చెరువు

రూ.కోట్లు ఖర్చు... ఫలితం తుస్సు!



పశువుల మేత బీడుగా మారిన పానకాల చెరువు

- ఇంజినీరింగ్ వైఫల్యంతో మూలకు చేరిన పానకాల చెరువు ప్రాజెక్టు
- దాహార్తితో జనం అల్లాడుతున్నా పట్టించుకోని యంత్రాంగం



గుండ్లకమ్మ నుంచి పానకాల చెరువుకు నీటిని సరఫరా చేసే వైపులైను

పథకం: పానకాల చెరువు రక్షిత పథకం
వెచ్చించిన నిధులు: రూ.7.5 కోట్లు (ప్రపంచ బ్యాంకు నిధులు)
పనుల ప్రారంభం: 2012
పూర్తి కావాల్సిన సమయం: 2014
లక్ష్యం: ఎనిమిది గ్రామాలకు తాగు నీరు అందించడం
ప్రస్తుత పరిస్థితి: పథకం నిరుపయోగంగా ఉంది

న్యూస్‌టుడే - నాగులుప్పలపాడు

ప్రపంచ బ్యాంకు నిధులతో వేలాది జనం దాహార్తి తీర్చేందుకు ఉద్దేశించిన పథకం ఇది. రెండేళ్ల క్రితమే పనులన్నీ పూర్తయ్యాయి. ఇంజినీరింగ్ అధికారుల వైఫల్యం కారణంగా... నీరొచ్చే దారి మాత్రం పనికిరాకుండా పోయింది. ఇప్పుడు అదే సాకుగా చూపుతూ రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన పథకాన్ని నిరుపయోగంగా వదిలేశారు. నాగులుప్పలపాడు మండలం చీర్వానుప్పలపాడులోని పానకాల చెరువు రక్షిత పథకం దుస్థితి ఇది.

ఇదీ విషయం...


ఎనిమిది గ్రామాల దాహార్తి తీర్చే ఉద్దేశంతో పానకాల చెరువులో ఎస్ఎస్ ట్యాంకు, రక్షిత పథకం పనులను... 2012లో రూ.7.5 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రారంభించారు. తొలుత పనులు వేగంగా జరిగినా తరువాత మందగించాయి. ఎట్టకేలకు 2015 చివరి నాటికి పనులు పూర్తి చేశారు. అయినా... ఈ పరిధిలోని గ్రామాలకు చుక్క నీరు అందడం లేదు. రెండేళ్లుగా పథకం నిరుపయోగంగానే దర్శనమిస్తోంది. కనీస నిర్వహణ లేక ఎస్ఎస్‌ట్యాంకు ప్రాంతంలో చిల్లచెట్లు మొలిచాయి. వర్షాలకు కాస్తోకూస్తో చేరిన నీళ్లు కూడా కలుషితమవుతున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతం పశువుల మేతబీడులా దర్శనమిస్తోంది. విలువైన పథకం మూలకు చేరుతున్నా... వినియోగంలోకి తెచ్చేందుకు యంత్రాంగం ఇటుగా చూడడం లేదు.

ఇంజినీరింగ్ లోపం...!

ఇక్కడి ఎస్ఎస్ ట్యాంకుకు గుండ్లకమ్మ ఎడమ కాలువ పరిధిలోని 12ఆర్ కాలువ నుంచి నీరు రావాల్సి ఉంది. గ్రావిటీపైనే నీరు చేరాల్సి ఉన్నప్పటికీ కాలువ అలైన్‌మెంట్ సక్రమంగా లేక నీరు రావడం లేదు. దీనిని బట్టి పథకం పనులు ఎంత శ్రద్ధగా చేశారో అర్థమవుతుంది. దీంతో గుండ్లకమ్మ జలశయం నుంచి అవసరం మేర నీటిని కాలువ ద్వారా తీసుకునే వెసులుబాటు ఉన్నా... తీసుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మెటార్లు, ఆయిల్ ఇంజిన్లు పెట్టి కొద్దోగొప్పో నీటిని చెరువులోకి పెట్టి... తొలినాళ్లలో పథకం నిర్వహించారు. తరువాత వదిలేశారు. రూ.కోట్లు వెచ్చించిన పథకం ఉత్సవ విగ్రహంలా దర్శనమిస్తోంది.

అల్లాడుతున్న జనం...

పథకం పరిస్థితి ఇలా ఉంటే... మరో వైపు గుండ్లకమ్మ నీరూ అందని పరిస్థితి నెలకొంది. జలశయం వద్ద శుద్ధి చేసిన జలాశయాన్ని గుండ్లపల్లి ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి మండలంలోని 16 గ్రామాలకు నేరుగా సరఫరా చేసేందుకు పైపులైన్లు ఏర్పాటు చేశారు. తిమ్మనపాలెం జాతీయ రహదారి వద్ద పైపులైను దెబ్బతినడంతో... ఈ పరిధిలోని గ్రామాలకు చుక్కనీరు అందడం లేదు. దీంతో ఏ పథకం నుంచీ తాగునీరు అందకపోవడంతో నాగులుప్పలపాడు మండలంలోని దాదాపు అన్ని గ్రామాల వారూ అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి... పథకాలు సక్రమంగా నడిచేలా చర్యలు చేపట్టి తమ నీటి కష్టాలు తీర్చాలని ఆయా గ్రామాల వారు కోరుతున్నారు.



అలంకారప్రాయంగా ఓవర్‌హెడ్ ట్యాంకు

చీర్వానుప్పలపాడు, అమ్మనబ్రోలు, కనపర్తి, కనపర్తి పరిధిలోని గ్రామాలు, చింతయగారిపాలెం, వినోదరాయునిపాలెం, చదలవాడ, కేసరివారిపాలెం గ్రామాలకు పథకం ద్వారా తాగు నీరు అందించాల్సి ఉంది.

ఎస్ఎస్ ట్యాంకు, ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణంతో పాటు ఆయా గ్రామాలకు నీటి సరఫరాకు అనుగుణంగా పైపులైన్లు వేశారు. అయినప్పటికీ నీటి సరఫరాకు చర్యలు తీసుకోలేదు.

నీరిచ్చిన దాఖలాలు లేవు...



పానకాల చెరువులో ఏర్పాటు చేసిన భారీ పథకం నిరుపయోగంగా తయారైంది. ప్రాజెక్టు పూర్తయి రెండేళ్లవుతున్నా... ఇప్పటికీ నీళ్లు నింపిన దాఖాలాలు లేవు. పనులు, సంబంధిత బిల్లులు అయ్యేంతవరకు చొరవ చూపిన యంత్రాంగం... ఎస్ఎస్ ట్యాంకును నింపేందుకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. **- జె.వెంకట్రాది, అమ్మనబ్రోలు**

ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి...



గుడ్లకమ్మ కాలువ ఎలైన్‌మెంట్ సక్రమంగా లేదని చెబుతూ... విలువైన ప్రాజెక్టును పూర్తిగా గాలికి వదిలేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి... తగిన చర్యలు చేపట్టాలి. జనం దాహార్తి తీర్చేందుకు చొరవ చూపాలి. **- పి.నారపరెడ్డి, కనపర్తి**

'ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వాలు విఫలం'

పామూరు, న్యూస్‌టుడే: ఉద్రిక్తలు సృష్టించడం.. కబుర్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలం వెళ్లబుచ్చుతున్నాయని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయడంలో విఫలమయ్యాయని సీపీఎం డివిజన్ కార్యదర్శి హనీఫ్ ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో మమ్మీ డాడీ సెంటర్ వద్ద ఆదివారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఉద్యోగం ఇచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. పంటలకు కనీస మద్దతు ధరను గ్యారంటీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని, పశువుల క్రయ విక్రయాలపై ఆంక్షలు రద్దు చేయాలన్నారు. రైతుల రుణాలన్నీ మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాల్యాద్రి, మీరావలి, మండ్లా వెంకటేశ్వర్లు, ఊసా వెంకటేశ్వర్లు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం డివిజన్ కార్యదర్శి హనీఫ్

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కోటపాడు(పొన్నలూరు), న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన పొన్నలూరు మండలం కోటపాడు పంచాయతీలోని బాలిరెడ్డిపాలెంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సంఘన రమణారెడ్డి(45) అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. గ్రామానికి రక్షిత నీటి పథకం నీరు రాకపోవడంతో మోటారు వేసేందుకు రమణారెడ్డి బావి వద్దకు వెళ్లాడు. స్విచ్ ఆన్ చేయగానే విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సమీపంలో ఉన్న బాలుడు గమనించి గ్రామస్థులకు సమాచారం అందించాడు. స్థానికులు వచ్చి చూడగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పంపిణీకి సిద్ధంగా 60 వేల మొక్కలు

మిల్లంపల్లె(యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలతో భూమి పదునెక్కి తేమశాతం పెరిగింది. దీంతో మొక్కలు నాటేందుకు అనువుగా మారింది. వనం- మనం, పచ్చదనం పెంచే కార్యక్రమాలకు దోహదం చేస్తోంది. రోడ్ల వెంట, ఖాళీ స్థలాల్లో నాటేందుకు వీలుగా మండలంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల్లో మొక్కలు అందుబాటులో ఉన్నాయి. మెట్టబోడు తొండా సమీపంలోని అటవీశాఖ నర్సరీలో దాదాపు 60 వేల మొక్కలు ప్రస్తుతం పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. వేప, కానుగ, తురాయి, నేరేడుతో పాటు ఖాళీ ప్రదేశాలు, అడవుల్లో నాటేందుకు అనువైన రాగి, మర్రి మొక్కలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మొక్కల కోసం ఇక్కడికి వస్తున్నారని రేంజర్ జ్ఞానప్రకాష్ పేర్కొన్నారు. వర్షాలు కురిసి మొక్కలు బతికేందుకు అనువుగా ఉందని, ఆసక్తి ఉన్నవారు ఉచితంగా తీసుకెళ్లి నాటుకోవచ్చని సూచించారు. కావాల్సివారు ఆధార్ కార్డు, ఒక అర్జీ ఇచ్చి తీసుకెళ్లాలని కోరారు.



నాటేందుకు సిద్ధం చేసిన మర్రి, రావి మొక్కలు



మొక్కలు గ్రేడింగ్ చేస్తున్న ఉపాధి హామీ కూలీలు



సంచార మరుగుదొడ్ల నమూనా

ఆకట్టుకున్నాయ్!

హైదరాబాద్ నుంచి చిత్తూరుకు తరలిస్తున్న ఆధునిక మరుగుదొడ్లు ఈ ప్రాంతీయులను ఆకట్టుకున్నాయి. రాష్ట్రీయ రహదారిపై కొప్పెరపాడు గ్రామ సమీపాన ఆదివారం ఉదయం రెండు లారీల్లో తరలిస్తున్న వీటిని స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

- న్యూస్‌టుడే, వి.కొప్పెరపాడు (బల్లికురవ)

ఏడాదిన్నర నుంచి తిరుగుతున్నా...



అధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం పత్రాలను చూపుతున్న తిరుపాలు

చీరాల మండలం పేరాలకు చెందిన పాటిబండ్ల తిరుపాలు గత కొన్నేళ్లుగా సెంట్రింగ్ పనికి కూలీగా వెళుతున్నాడు. సొంత యూనిట్ పెట్టుకుంటే ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కవచ్చని, ప్రభుత్వ పథకాల సాయంతో ఎదగవచ్చని ఆశించి- 2015-16 ఆర్థిక సంవత్సరంలో రుణం కోసం ఎస్సీ కార్పొరేషన్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. ఐడీ నంబరు 20150723075తో సెంట్రింగ్ యూనిట్ మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం మంజూరు పత్రాన్ని జారీ చేసింది. కానీ, బ్యాంకర్ల సహకారం కొరవడి నేటికీ అతడికి రుణం అందలేదు. విచిత్రమేమిటంటే.. బ్యాంకు అధికారులు ఇచ్చిన అనుమతి పత్రంలోనే రుణ ఖాతా సంఖ్య తప్పుపడిందంటూ రుణం ఇవ్వలేదు. ఎన్నిసార్లు తిరిగినా, బ్యాంకర్లు పట్టించుకోకపోవడంతో ప్రగతి భవన్‌లోని ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తిరుపాలు చెబుతున్నారు. నాకు రూ.1.50 లక్షల రుణం వచ్చిందని పత్రం ఇచ్చారు కానీ, బ్యాంకు ఖాతా సంఖ్య తప్పుగా ముద్రించి ఇచ్చారు. దీనివల్ల రుణం రాలేదు.. సరి చేస్తామంటున్నారు. ఇంత వరకూ ఇవ్వలేదు.

రుణం.. అందని ద్రాక్ష

మోకాలడ్డుతున్న బ్యాంకర్లు
రెండేళ్ల కిందటి రుణాలకూ దిక్కులేదు
మంజూరైన యూనిట్లు 8,056
లబ్ధిదారులకు చేరింది 3,725



ప్రభుత్వ సంక్షేమ పథకాలంటే లబ్ధిదారులు భయపడుతున్నారు. బ్యాంకులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పినా... పూచీకత్తు లేదనే కారణాలు చూపి లబ్ధిదారులకు రుణం ఇవ్వడం లేదు. ఒక వేళ రుణం ఇవ్వడానికి అనుమతి పత్రాలు ఇచ్చినా.. ఆనక సాంకేతిక లోపాల పేరుతో కొర్రీలు వేసి లబ్ధిదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. ఫలితంగా.. దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించని చందంగా ఏడాది పొడవునా లబ్ధిదారులు బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. - న్యూస్‌టుడే, ఒంగోలు సంతపేట

పేదరికంలో ఉన్న కుటుంబాలకు రుణాలు పంపిణీ చేసి, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం ఏటా పెద్ద మొత్తంలో రుణాలు అందిస్తోంది. ఆయా కార్పొరేషన్ అధికారులు జిల్లా స్థాయిలో గత ఏడాది వచ్చిన దరఖాస్తులు, ప్రస్తుతం రుణం ఇవ్వడానికి ఉన్న అవకాశాలను అంచనా వేసి వార్షిక ప్రణాళికలు రూపొందిస్తారు. అవసరమైన వ్యయంపై జిల్లా అధికారులు తయారు చేసిన నివేదికలను పరిశీలించిన ప్రభుత్వం- జిల్లాలోని ఆయా కార్పొరేషన్లకు వేర్వేరుగా రుణాలు కేటాయిస్తుంది. కేటాయించిన రుణాల ఆధారంగా జిల్లా స్థాయిలో అధికారులు లక్ష్యాలను నిర్దేశిస్తారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు లక్ష్యాల మేరకు రుణం లబ్ధిదారులకు చేరేలా యంత్రాంగం కృషి చేస్తోంది. కానీ, అమలయ్యే వివిధ పథకాలతో ఇచ్చే రుణాలకు బ్యాంకు అనుబంధ రుణాన్ని జోడించడంతో లబ్ధిదారులకు అవి సక్రమంగా చేరడం లేదు.

కార్పొరేషన్ కార్యాలయం	లబ్ధిదారుల లక్ష్యం	నిధుల లక్ష్యం రూ.కోట్లు	లబ్ధిదారుల మంజూరు	నిధుల మంజూరు రూ.కోట్లు	లబ్ధిదారుల గ్రౌండింగ్	నిధులు గ్రౌండింగ్ రూ.కోట్లు
ఎస్సీ	3,567	40.59	3,370	43.77	1,724	22.40
ఎస్టీ	332	5.60	496	5.94	476	0.40
కాపులు	2,850	18	928	17.26	361	6.72
బీసీలు	3,132	17.20	2,500	26.25	486	5.09
ముస్లిం మైనార్టీ	1,382	7	757	5.85	673	5.16
క్రిస్టియన్ మైనార్టీలు	80	0.80	5	0.08	5	0.08
మొత్తం	11,343	రూ.89.19	8,056	రూ.99.92	3,725	రూ.39.85

లక్ష్యాలను రెండేళ్లుగా చేరుకోలేని పరిస్థితి జిల్లాలో నెలకొంది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణాలు నేటికీ 46.23 శాతానికి మించకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది.

2015-16 కేటాయింపులు:


ఈ నెల 24 నుంచి 2017-18 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ కార్పొరేషన్ రుణ లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమైంది. ఇంత వరకూ బాగానే ఉన్నా.. బ్యాంకుల సహకారం కొరవడి 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ల కింద మంజూరైన యూనిట్లలో కేవలం ఎస్సీలకు 960 యూనిట్లు గ్రౌండింగ్ కాగా, మిగిలినవి లబ్ధిదారులకు చేరనేలేదు.

2015-16 మంజూరు

ఆయా కార్పొరేషన్ల ద్వారా 2015-16 ఆర్థిక సంవత్సరంలో 11,343 మందికి రూ.89.19 కోట్ల రుణం ఇవ్వాలని జిల్లా యంత్రాంగం లక్ష్యాలను నిర్దేశించింది. కానీ, అందులో 8,056 మందికే రుణాలు అధికారికంగా మంజూరు చేస్తూ పత్రాలు జారీ అయ్యాయి. వీరికి రూ.99.92 కోట్ల రుణం ఖర్చు పెట్టడానికి ఆమోదం లభించింది. క్షేత్రస్థాయిలో ఇప్పటి వరకూ గ్రౌండింగ్(లబ్ధిదారుల చెంతకు చేరిన రుణాల శాతం) 46.23 శాతం జరిగింది. అంటే 3,725 మంది లబ్ధిదారులకు కేవలం 39.85 కోట్లు పంపిణీ జరిగింది. అధికారికంగా మంజూరైనా రుణం చేరని వారు 4,331 మంది ఉండగా- చేరని మొత్తం రూ.60.07 కోట్లు.

ఎస్సీల పరిస్థితి...

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2014- 15 ఆర్థిక సంవత్సరంలో 2,816 మందికి రూ.32.70 కోట్ల పంపిణీకి ప్రభుత్వం అధికారికంగా మంజూరు చేసినా, కేవలం 2,269 మందికే రూ.26.27 కోట్లు పంపిణీ చేశారు. మిగిలినవారంతా నేటికీ బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు.


INDIAN OVERSEAS BANK
CHIRALA BRANCH (0383)
HIGH SCHOOL ROAD
CHIRALA.

Ph: 08594-23
08594-
E-mail: iob038

To
Mr.Patibandla Thirupal
S/o.P.Issac
6-1-61/1, Novalpeta, Perala
Chirala.

Dear Sir,

Sub: DSCSCS Ltd. Prakasam Dt. SC-AP 2015-16 Sanction of subsidy
Benf.Id:20150723075/ AADHAR 947314744742, SC-Action Plan

With reference to your Sanction letter dated :01/04/2016 on captioned subject. We hereby confirm that we haven't received subsidy from S.C-Corporation to mentioned number Account : 038301000020328 with us. On receiving the subsidy Bank will ... process to ground the unit.

Thanking you.

Yours faithfully

బ్యాంకు జారీ చేసిన పత్రం ఇదే...

గ్రౌండింగ్ కాని వారికి అవకాశం

– ఎ.జయరామ్, అన్ని కార్పొరేషన్ల పర్యవేక్షణ అధికారి, కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్

గత రెండు, మూడేళ్లుగా రుణం మంజూరై, గ్రౌండింగ్ కాని వారందరికీ ఈ నెలాఖరులో రుణం ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే గత మూడేళ్ల పెండింగ్ రుణాలన్నీ తక్షణమే గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ అన్ని బ్యాంకుల అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులోపు గ్రౌండింగ్ చేయాలని బ్యాంకులకు సూచించాం. అనంతరం మురిగిపోయే అవకాశం ఉంది.

30న సబ్ జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: సబ్ జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక ఈ నెల 30వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఒంగోలు డీఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతుందని జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి జె.కోటేశ్వరరావు(కోటి) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2002, జనవరి ఒకటో తేదీ, ఆ తర్వాత జన్మించిన వారు ఎంపిక ప్రక్రియలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో పీఈటీ కె.వెంకటేశ్వర్లు వద్ద హాజరుకావాలని సూచించారు. ఇక్కడ ఎంపికైన జిల్లా జట్టు సెప్టెంబరు రెండు, మూడు తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు.

రూ.3 లక్షలు పలికిన అయ్యలూరివారిపల్లి లడ్డూ

అయ్యలూరివారిపల్లి(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: మండలంలోని అయ్యలూరివారిపల్లిలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూ వేలం పాటలో రూ.3,10,000 పలికింది. వినాయకుని లడ్డూకు ఆదివారం వేలంపాట నిర్వహించగా అయ్యలూరివారిపల్లి గ్రామానికి చెందిన ముత్యాల నారాయణరెడ్డి రూ.3,10,000కు పాడి కైవసం చేసుకున్నారు. అలాగే స్వామివారి వెండి కలశాన్ని భూమిరెడ్డి సుధాకర్‌రెడ్డి రూ.2,12,000 దక్కించుకున్నారు. అనంతరం గణనాథుని విగ్రహ నిమజ్జనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.



వేలంలో లడ్డూను దక్కించుకుని తీసుకెళ్తున్న నారాయణరెడ్డి



వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న వెంకట రామయ్య

రాజంపల్లి లడ్డూ రూ.1.50 లక్షలు

దర్శి, న్యూస్‌టుడే: మండలంలోని రాజంపల్లిలో విఘ్నేశ్వరుని లడ్డూ రూ.1.50 లక్షలు పలికింది. మాజీ ఎంపీపీ మణిదపు వెంకటరామయ్య బహిరంగ వేలంలో ఈ మొత్తానికి దక్కించుకున్నారు. 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఇదే అత్యధిక ధర కావడం విశేషం.



లడ్డూ దక్కించుకున్న అహమ్మద్ బాషాను సన్మానించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, నిర్వాహకులు

సామరస్య ప్రతీక

రేడియోబావి కూడలి (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : గిద్దలూరు నగర పంచాయతీ రేడియోబావి కూడలిలోని నవవస్త్ర గణపతి నిమజ్జనం సందర్భంగా ఆదివారం సాయంత్రం లడ్డును గిద్దలూరుకు చెందిన పండ్లవ్యాపారి షేక్ అహమ్మద్ బాషా రూ.30వేలకు దక్కించుకున్నారు. వేలాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి ప్రారంభించారు. లడ్డును ఆయనకు అందజేసి, సన్మానించారు. అహమ్మద్ బాషా లడ్డును కన్యకాపరమేశ్వరి పాదల చెంత ఉంచి వర్షాలు బాగా కురవాలని పూజలు చేశారు. అనంతరం కులమతాలకు అతీతంగా అందరికీ లడ్డు పంచి పెట్టాలని ఆయన కమిటీ నిర్వాహకులకు తెలిపారు.





- సమస్యలకు సాంకేతికతతో పరిష్కారం
- ముందంజలో చీరాల పురపాలక సంఘం
- మున్సిపాలిటీలో అమెరికా బృందం పరిశీలన

అమెరికానే చీరాలొచ్చింది...

పురపాలకాల్లో సమస్యలను అధికారుల దృష్టికి పౌరులు తీసుకెళ్లి పరిష్కరించుకోవడం ఇక ఎంతో సులువు. పుర సేవా యాప్‌ను చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇది తెలుగు, ఆంగ్లం రెండు భాషల్లో ఉంటుంది. పది విభాగాలు ఉంటాయి. వీటిలో ఫిర్యాదులు ఒకటి ఇందులో పరిపాలన, సాంకేతిక విభాగం, పారిశుధ్యం, రెవెన్యూ, వీధి దీపాలు, నీటిసరఫరా... ఇలా పురపాలక సంఘం అందించే సేవలపై ఈ విభాగంలో ఫిర్యాదు చేయవచ్చు. వీటిని పూట నుంచి 7 రోజుల లోపు ఆయా సమస్యలకు పరిష్కారం చూపుతారు. ఇందులో అడిగిన వివరాలు నమోదు చేయాలి. ఫొటోతో పాటు సులువుగా నమోదు చేయవచ్చు. అదేవిధంగా వివిధ రకాల పన్నులు, భవన నిర్మాణ అనుమతులు, క్రమబద్ధీకరణ, ఇలాంటి అంశాలు కూడా ఇందులో నమోదు చేసి పరిష్కారం చేసుకోవచ్చు.

రోజుల వ్యవధిలోనే పరిష్కారం...

చరవాణితో పాటు కంప్యూటర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. అదేవిధంగా కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి వివరాలు చెబితే వాటిని నమోదు చేసుకుని పరిష్కరిస్తారు. నమోదు చేసినపుడు రిజిస్టర్ అయినట్టు చరవాణికి ఒక సమాచారం అందుతుంది. పరిష్కారం అయిన తర్వాత మరో సమాచారం వస్తుంది. సమస్యలు పరిష్కారం చేసినట్లు ఫొటోలు కూడా అందులో ఉంచుతారు.

యాప్‌ల డౌన్‌లోడ్‌లో ముందంజ...

ప్రజలకు ఈ- పుర సేవా యాప్‌లపై అవగాహన కల్పించి వాటిని ఎక్కువగా నమోదు చేయటంలో చీరాల పురపాలక సంఘం ముందజలో ఉంది. చాలా పెద్ద పురపాలక సంఘాలు, కార్పొరేషన్‌ల కంటే ఎక్కువగా ఇక్కడ 3589 యాప్‌లను డౌన్‌లోడ్ చేయించారు. తర్వాత ఒంగోలులో 3079 నమోదయ్యాయి. రాష్ట్రంలోనే చీరాల మూడో స్థానంలో ఉండగా జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత మార్కాపురం 922, కందుకూరు 789 మున్సిపాలిటీలు, అద్దంకి 847, గిద్దలూరు 820 చీమకుర్తి 734 నగర పంచాయతీలు వరుస స్థానాల్లో ఉన్నాయి. అదేవిధంగా సమస్యలు పరిష్కార విషయంలో జిల్లాలో చీమకుర్తి వంద శాతంతో ముందంజలో ఉండగా అద్దంకి 99.84, మార్కాపురం 99.76, చీరాల 99.75 శాతంతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. చీరాలలో ప్రతిరోజు పదికి పైగా సమస్యలు పుర సేవా యాప్ ద్వారా వస్తున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు.



పురసేవా కేంద్రం

'డిజిటల్ ఇండియా' అనేది ప్రధాని నరేంద్ర మోదీ నినాదం. ఇందులో భాగంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విభాగాల్లో డిజిటల్ గవర్నెన్స్‌ను అమలు చేస్తున్నారు. దీని ద్వారా ప్రజలు వారి ఇంటి నుంచే సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది. పారదర్శకతతో పాటు ముఖ్యమంత్రి నుంచి మంత్రులు ఆయా శాఖల ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అవకాశం కలుగుతుంది. దీనివలన కిందిస్థాయి సిబ్బందిలో జవాబుదారీతనం ఏర్పడుతుంది. ఈ విధానం ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరం పరిష్కరించేందుకు పుర సేవా యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీనిద్వారా పురపాలకాల్లో ప్రజల సమస్యలు నిర్ణీత గడువు లోపు పరిష్కారం అవుతున్నాయి. ఈ సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రజల సమస్యలు పరిష్కారం చేయటంలో చీరాల పురపాలక సంఘం ముందుంది. ఇటీవల ఇక్కడ నిర్వహిస్తోన్న ఈ- గవర్నెన్స్‌ను పరిశీలించటానికి అమెరికా విశ్వవిద్యాలయ బృందం చీరాల రావడం విశేషం.

–న్యూస్‌టుడే, చీరాల

అమెరికా బృందం పరిశీలన...

రాష్ట్రంలో అమలవుతున్న ఈ-గవర్నెన్స్‌ను పరిశీలించేందుకు అమెరికాలోని మిట్ విశ్వ విద్యాలయానికి చెందిన బృందం ఇటీవల చీరాలలో పర్యటించింది. ఇక్కడ ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా పుర సేవా యాప్ ద్వారా సమస్యలు ఏవిధంగా పరిష్కరిస్తున్నదీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ- పరిపాలనపై సంతోషం వ్యక్తం చేశారు. అమెరికా వంటి అగ్రరాజ్యాలకు దీటుగా ఇక్కడ పాలన కూడా ఉందని కితాబునివ్వడం గమనార్హం. ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేయడానికి తమ విశ్వవిద్యాలయం నుంచి సహకారం అందజేస్తామన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న అమెరికా బృందం (పాత చిత్రం)

అందరి సహకారంతోనే చేరువ...



పుర సేవా యాప్‌ను ప్రజలకు చేరువ చేసేందుకు ఎంతో కృషిచేశాం. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఇలా 23 బృందాలను ఏర్పాటు చేశాం. వారి ద్వారా అవగాహన కల్పించి ఎక్కువ మంది ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాం. ప్రస్తుతం సమస్యలు కూడా బాగానే వస్తున్నాయి. వీటిని తక్షణం పరిష్కరిస్తున్నాం.

–శ్రీనివాసరావు, కమిషనర్

ఉన్నత విద్యకు లక్ష్మీ కటాక్షం...

- బ్యాంకు రుణాలకు ప్రత్యేక పోర్టల్
- కేంద్రం చొరవతో పథకం అమలు



కేంద్ర ప్రభుత్వం అందరికీ విద్యావకాశాలు కల్పించడం, యువతలోని నైపుణ్యాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోంది. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువతలోని సామర్థ్యాలను వినియోగించుకునేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఉన్నత విద్య అభ్యసించడానికి ఆర్థిక ఇబ్బందులు పడకుండా ముందుకు సాగాలని యోచించారు. అందుకు తగినట్లుగానే కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ 2015-16 కేంద్ర బడ్జెట్‌లో విద్యాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు. దీని ఆధారంగా ఉన్నత విద్య అభ్యసించే వారందరికీ ఉపయోగపడేలా విద్యా రుణాలు, ఉపకార వేతనాలు అందించడానికి ప్రత్యేక పోర్టల్ రూపొందించారు. కానీ జిల్లాలో ఈ పథకాన్ని విద్యార్థులు పెద్దగా ఉపయోగించుకోవడం లేదనే చెప్పాలి. ఇంజినీరింగ్, మెడిసిన్, ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకుంటే పథకం లక్ష్యం నెరవేరుతుంది.

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

పేదలైన ప్రతిభావంతులు సరైన ఆర్థికసాయం అందక ముందుకు సాగలేకపోతున్నారు. వారందరికీ బ్యాంకు రుణాలు సులువుగా అందించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్రం భావించింది. ఈ క్రమంలో 'విద్యాలక్ష్మి' పథకాన్ని తీసుకొచ్చింది. నూతన విధానంలో బ్యాంకులకు పరుగులు పెట్టక్కర్లేకుండా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లోనే వివరాలు తెలుసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవచ్చు.

పోర్టల్‌లో నమోదు కావడం ఇలా...

తొలుత http//www.vidyalakshmi.co.in వెబ్‌సైట్లోకి వెళ్లాలి. ముఖపేజీలో రిజిస్టర్ బాక్స్‌ను క్లిక్ చేయాలి. అందులోని దరఖాస్తులో అడిగిన పేరు, వివరాలన్నింటినీ వరుసగా నమోదు చేయాలి. తర్వాత యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వస్తుంది. దీని ఆధారంగా రెండో బాక్స్ తెరవాలి. అందులో ఫిలప్ సింగిల్ ఫామ్ అని ఉంటుంది. దీనిని క్లిక్ చేసుకుని అడిగిన వివరాలను అందివ్వాలి. తదుపరి మూడో బాక్స్‌ను తెరిచి అప్లై మల్టీపుల్ బ్యాంక్స్ క్లిక్ చేసుకుని మీరు ఏ బ్యాంకు ద్వారా రుణం పొందాలనుకుంటున్నారో సంబంధిత బ్యాంకు దరఖాస్తును పూర్తి చేసుకుని ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేసుకోవచ్చు. అప్పటితో మీ పని చాలా వరకు పూర్తవుతుంది. తర్వాత మీ దరఖాస్తు ఏ స్థితిలో ఉంది, రుణం ఎప్పుడు వస్తుంది, ఎంత ఇస్తారు అన్న వివరాలను కూడా ఎప్పటికప్పుడు ఈ సైట్లోనే మీ పాస్‌వర్డ్ ఆధారంగా తెలుసుకోవచ్చు.

మీకోసం

పర్యవేక్షణ ఇలా...

విద్యా రుణాలు అందించే ఈ ప్రత్యేక పోర్టల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తుంది. ఉన్నత విద్యాశాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ, భారతీయ బ్యాంకుల సంఘం(ఐబీఏ) సంయుక్త ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తారు. దీన్నంతటినీ ఎన్ఎస్‌డీఎల్ ఈ-గవర్నెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు 24 బ్యాంకులు ఈ పోర్టల్‌కు అనుసంధానం అయ్యాయి. త్వరలో విస్తరించనున్నారు. 30 రకాల విద్యా రుణాలు అందిస్తున్నారు. అన్ని రకాల దరఖాస్తులు ఇందులో అందజేయవచ్చు.



విద్యార్థులు సిద్ధం చేసుకోవాల్సినవి ఇవీ..

- విద్యార్థులు చివరగా చదివిన విద్యా సంస్థ నుంచి బదిలీ ధ్రువీకరణ పత్రం, మార్కుల జాబితాలు.
- ఇప్పటి వరకు పొందిన ఉపకార వేతనాల పత్రాలు.
- ఉన్నత విద్యకు సంబంధించిన ర్యాంకు కార్డు, ప్రవేశ అనుమతి పత్రాలు.
- చదవాల్సిన కోర్సుకు సంబంధించిన ఫీజుల అంచనా వివరాల పత్రాలు.
- తల్లి, తండ్రి, సంరక్షకుడు, విద్యార్థికి సంబంధించిన పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు.
- విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులైతే.. వారి వేతన ధ్రువీకరణ పత్రాలు.
- హామీకి సంబంధించిన ఆస్తి వివరాల పత్రాలు.
- నివాస ధ్రువీకరణ తెలిపే ఓటరు ఐడీ, ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు వంటి నకళ్లు.

రుణాలిచ్చే బ్యాంకులివీ...

ఎస్‌బీఐ, కెనెరా, కోటక్ మహీంద్ర, విజయా, యూనియన్, ఆంధ్రా, ఐడీబీఐ, యూబీఐ, పంజాబ్ నేషనల్, బీవోబీ, సెంట్రల్, హెచ్‌డీఎఫ్‌సీ, దేనా తదితర బ్యాంకులు.



పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్

తెలుగు పద్యం.. అజరామరం...



- ఐటీ యువతా పద్యాలను చదువుతోంది
- ఎందరో మహానుభావులు.. అందరికీ వందనాలు

ముఖాముఖి

పద్యం అజరామరం..
దాని వెలుగు చిరకాలం...
తరతరాలకూ ఇదే సత్యం... అంటూ ఢంకా భజాయించి చెబుతున్నారు ఆధునిక పద్య కవితా నిధి, సాహితీ స్రష్ట, బహు గ్రంథ రచయిత ఆచార్య బేతవోలు రామబ్రహ్మం. పద్యం గొప్పను వివరించారు. ఎందరో కవులు ప్రపంచ భాషా యవనికపై తెలుగును అజేయంగా నిలిపారని కొనియాడారు. భాషకు విప్లవాత్మక వినియోగతను ఆపాదించి ప్రజల నాలుకలపై పద్యాన్ని నర్తనమాడించిన ఘనత వేమనకు దక్కుతుందన్నారు. శిష్ట గ్రాంథిక భాషను పశువుల కాపరికి సైతం చేరువ చేసిన జంట కవులు తిరుపతి వేంకట కవులు... ఇలా ఎందరో మహనీయులు పద్యానికి తమ కవితా సంపత్తితో పెద్ద పీట వేశారని ఆయన చెప్పారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన ఆదివారం అద్దంకి వచ్చారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ వివరాలు ఓసారి చదువుదాం...

– న్యూస్‌టుడే, పంగులూరు, అద్దంకి

న్యూస్‌టుడే: పద్య కవిత్వాన్ని సామాన్యుని దగ్గరకు తీసుకెళ్లాలంటే ఏం చేయాలి..?

బేతవోలు: ప్రజల్లో పద్య కవిత్వంపై అభిమానం ఉంది. అయితే చదివి అర్థం చేసుకుని ఆనందించలేకపోతున్నారు. దీనికి పరిష్కారమార్గం ఒక్కటే.... పద్య కావ్యాలకు వాడుక తెలుగు వ్యాఖ్యానాలు రావాలి. పాండిత్యాన్ని ప్రదర్శించే పాత పద్ధతిలో కాకుండా ఈనాటి పాఠకులకు అవసరమైనంత మేరకు అందుబాటులోకి తెచ్చే వ్యాఖ్యాన పద్ధతి రావాలి. దీనికి నేనొక పేరుపెట్టాను అదే 'పాఠకమిత్ర వ్యాఖ్య'.

న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో అలవోకగా పద్యాలను రాయగలిగేవారు., వారు రాసిన పద్యాలను అర్థం చేసుకునే వారి సంఖ్య తగ్గిపోతోందనే వాదన వినిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పద్య కవిత్వ భవితవ్యం ఎలా ఉండబోతోందనుకుంటున్నారు..?

బేతవోలు:: అసలు సాహిత్యాన్ని సీరియస్‌గా తీసుకుని ఏ రూపంలోనైనా రాసే ప్రతిభావంతుల సంఖ్య, అభిమానంతో పుస్తకం చదివేవారి సంఖ్య రెండూ తగ్గాయి. ప్రపంచీకరణ, ఆధునిక పరిస్థితులు.. ఏవైనా అనండి మన సంప్రదాయాలకు, సాహిత్య, సంస్కృతులకు మనల్ని దూరం చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఒక పునరుత్థానం కావాలి. అది త్వరలోనే మనందరం చూస్తాం. ఐటీ రంగంలోని యువత కూడా ఇప్పుడు త్యాగరాజ కీర్తనలు, బాలమురళీకృష్ణ పాటలను ఆస్వాదిస్తోంది. బాపూ, విశ్వనాథ్ వంటి వారి సినిమాలను చూస్తున్నారు.

న్యూస్: పద్యం గొప్పతనాన్ని వివరిస్తారా..?

బేతవోలు: అందం, చందం, కవితా సౌందర్యం, సందర్భశుద్ధి మన పద్యాలన్నింటిలో కనిపిస్తాయి. ఇవి ఇతర భాషల్లో వాటి కన్నా చాలా గొప్పవి. కవులందరూ గొప్పవారే. రచనల్లో ఒక్కొక్కరిలో ఒక్కో అందం, శైలి ఉంది. పింగళి సూరన నాకిష్టమైన పూర్వకవి. ఆధునిక పద్య కవుల్లో తిరుపతి వేంకటకవులు, విశ్వనాథ సత్యనారాయణ, గుర్రం జాషువా, కరుణశ్రీ వంటి ఎందరో మహానుభావులు.

న్యూస్: పద్యానికి పురిటిగడ్డ వంటి అద్దంకిపై మీ అనుభూతి..


బేతవోలు: అద్దంకి గతంలో చాలా సార్లు వచ్చాను. ఎప్పుడు వచ్చినా నాలో ఒకరకమైన భక్తి భావన ఇక్కడ పులకిస్తుంది. కవిత్రయంలో ఒకరైన ఎర్రన గారి ఊరు వచ్చిన అనుభూతి కలుగుతుంది. పండితులకు పల్లకీ పట్టిన రెడ్డిరాజుల కాలం గుర్తుకు వస్తుంది. ఇక వీటన్నింటితో పాటు ప్రౌఢ పద్యకవి గాడేపల్లి సీతారామమూర్తి దర్శన భాగ్యం మరింత ఆనందదాయకం.

న్యూస్: తెలుగుకు ప్రాచీన భాషగా హోదా లభించిన అనంతర పరిణామాలు...

బేతవోలు: సంప్రదాయ తెలుగు సాహిత్యం- సర్వోన్నత సాధన కేంద్రం(సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ క్లాసికల్ తెలుగు) మైసూరులో ఉంది. దీనిని ఇప్పటి వరకు తెచ్చుకోలేకపోయాము. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఈ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

కరవులోనూ కర్షక విజయం...

- వర్షాభావ పరిస్థితుల్లో ముందు చూపు
- ఆధునిక పద్ధతుల్లో సాగు
- అంతర పంటలతో అధిక ఆదాయం



తీవ్ర వర్షాభావం తడారిన భూగర్భంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్న ఆధునిక వ్యవసాయంలో దీర్ఘకాలిక, వాణిజ్య పంటల సాగులో ముందుకు సాగుతున్నాడు. వ్యవసాయ బోర్లలో ఉన్న నీరు ఎప్పుడు ఆగిపోతాయనే మనోవేదనతో సాగు చేపట్టలేని పరిస్థితుల్లో నీటి పొదుపు పద్ధతులతో అనుకూల పంటలు సాగు చేపట్టి ఆదాయ మార్గాల వైపు మరలుతున్నారు.


నిమ్మతోటలో అంతర పంటగా సాగు చేసిన తోటకూర

పొదిలి గ్రామీణం, న్యూస్‌టుడే:

మండలంలోని మాదాలవారిపాలెం గ్రామానికి చెందిన బలగాని చిన నాగరాజుకు రెండున్నర ఎకరాల భూమి ఉంది. ఇందులో ప్రభుత్వ పథకాల ద్వారా నిమ్మ మొక్కలు నాటుకున్నారు. కానీ కాపునకు రావడం ఆలస్యమైంది. ఈ క్రమంలో అతను అంతర పంటల సాగు చేపట్టారు. ఇరవైసెంట్లలో అయిదు వేల పెట్టుబడితో గత ఎనిమిది నెలల నుంచి వివిధ రకాల ఆకు కూరల సాగు చేపట్టాను. గతంలో ఇతర ప్రాంతాలకు వ్యవ కూలీగా వెళ్తే రోజు వారీ నాలుగు వందలు వచ్చేవి. ప్రస్తుతం దంపతులిద్దరు తోటకూర సస్యరక్షణ చర్యలు చేపడుతూ సాగు చేసుకుంటున్నారు. రోజు వారీగా ఎనిమిది వందల రూపాయలు పైగా ఆదాయం గడిస్తున్నారు.


సస్యరక్షణ చర్యలు చేపడుతున్న రైతు బలగాని చిన నాగరాజు

వ్యవసాయం వదిలేద్దామనుకున్నా

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు మేడం భాస్కరరెడ్డి. తీవ్ర నీటి ఎద్దడి పరిస్థితుల కారణంగా వ్యవసాయాన్ని వీడుదామని అనుకున్నారు. ఈ తరుణంలో అధికారుల సూచనల మేరకు ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునేలా మల్చింగ్ విధానంలో సాగుకు ఉపక్రమించారు. ఒకటిన్నర ఎకరాలో బొప్పాయి సాగు చేపట్టారు. అంతర పంటగా డ్రిప్ పరికరాలతో జామ నాటుకున్నారు. మల్చింగ్ ద్వారా నీటి పొదుపుతో పాటు కలుపు నివారణ, చీడ పీడల బెడద లేకుండా ఉంది. బొప్పాయి పంటకు ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు నేరుగా బలం మందులు చేరుతున్నాయని.. ఈ విధానంలో అనదనపు ఖర్చులు తగ్గడంతో పాటు, వాతావరణం అనుకూలిస్తే తగిన ఆదాయం వస్తుందని భాస్కర రెడ్డి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు.



–మేడం భాస్కరరెడ్డి,రైతు గొల్లపల్లి.

గొల్లపల్లిలో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న బొప్పాయి



రేణిమడుగులో సాగు చేసిన గోరుచిక్కుడు

కూరగాయలు.. భలే బాగు...

పామూరు మండలంలోని మోపాడు, బొట్లగూడూరు, తిరగలదిన్నె, అయ్యవారిపల్లి, మార్కొండపురం, రేణిమడుగు గ్రామాలకు చెందిన పలువురు రైతులు కూరగాయల సాగు చేపట్టారు. ప్రధానంగా వంగ, బెండ, చిక్కుడు, గోరుచిక్కుడు, సొర, దోస, టమోటా పంటలను సాగు చేస్తున్నారు. పొలాన్ని ప్రణాళికాబద్ధంగా చిన్న కమతాలుగా విభజించుకుని ఏడాది పొడవునా గిరాకీకి తగ్గట్టుగా ఏదో ఒక కూరగాయల పంటలను సాగు చేస్తున్నారు. వీరు పండించిన కూరగాయలను పామూరు, కనిగిరి, సీఎస్‌పురం మార్కెట్లకు తరలించి విక్రయిస్తున్నారు. –న్యూస్‌టుడే, పామూరు

బొట్లగూడూరులో సాగు చేసిన వంగ


ఉద్యాన పంటలకు ప్రోత్సాహం...

ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు ముందుకొస్తే తగిన ప్రోత్సాహం అందిస్తున్నాం. కూరగాయల విత్తనాలకు రాయితీ ఇవ్వడంతో పాటు మల్చింగ్ షీటు ఏర్పాటు చేసుకునే వారికి హెక్టార్‌కు రూ.16 వేలు అందిస్తున్నాం. ప్యాక్ హౌస్‌ల నిర్మాణం కోసం రూ.2 లక్షల రాయితీ, పండించిన కూరగాయలు తరలించేందకు వీలుగా ప్లాస్టిక్ బుట్టలకు 50 శాతం రాయితీపై అందిస్తున్నాం. బొట్లగూడూరు, రేణిమడుగు, మోపాడు, అయ్యవారిపల్లి, నుచ్చుపొద, పీసిపల్లి, కనిగిరి మండలాల్లో వంగ, బెండ, దొండ, చిక్కుడు తదితర ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. రైతులు ముందుకొచ్చి రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ ఉద్యాన పంటల సాగులో ఆర్థికంగా నిలుదొక్కుకోవాలి.

–ఉద్యానశాఖ అధికారి దీప్తి

అయిదు ఎకరాల్లో...



నాకనున్న అయిదు ఎకరాల పొలంలో ఉద్యాన పంటలైన బెండ, వంగ, చిక్కుడు, టమోటా సాగు చేస్తున్నాను. అనుకున్న మేర దిగుబడులు వస్తున్నాయి. ధరలు కూడా ఆశాజనకంగా ఉంటున్నాయి. ఎకరాకు రూ.30 వేల వరకు పెట్టుబడిగా పెట్టాను. పంట దిగుబడి బాగా వస్తే రూ.లక్షకు పైగా ఆదాయం వస్తోంది. –కోటపాటి వెంకటేశ్వర్లు

నష్టం చూసింది లేదు...



నాకున్న నాలుగెకరాల్లో గోరుచిక్కుడు, చిక్కుడు, బెండ, సాగు చేస్తున్నాను. కచ్చితమైన ఆదాయం పొందుతున్నాను. ఇప్పటి వరకు నష్టం చూసిందే లేదు. ఇక్కడ పండించిన కూరగాయలను పామూరు, కనిగిరి మార్కెట్‌లకు తరలించి ఆదాయం పొందుతున్నాను.

–గద్దె నరసింహారావు

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది

– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం


చిలిపి ప్రశ్న సముద్రము మధ్యలో ఏముంటుంది?

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?

a



b



c



ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.




1 ______



2 ______

ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.



గ్రాఫిక్: **పార్థు**

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!

టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య


జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు

చిలిపి ప్రశ్న: 'ముద్ర'

చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి

అది ఎవరు: a

సుడోకు



ఆరోగ్యంతో ఆటలు...!

(మొదటిపేజీ తరువాయి)

వస్తున్నాయని విన్నవించారు.

ఎలా కలుపుతున్నారంటే...!

ఈ విధానం అన్ని మిల్లుల్లోనూ క్రమపద్ధతిలో సాగిస్తున్నారు. ముందుగా తీసుకువచ్చిన ధనియాలను ఆడించి శుభ్రం చేస్తారు. తర్వాత వాటిని ఒక పరదాపై ఆరబెట్టి నీటిని కలుపుతారు. ఇలా చేయడం వల్ల గింజ గట్టిపడుతుంది. ఆరిన తర్వాత ధనియాలను సంచుల్లో కుక్కి ఈ బస్తాలను ఒక గదిలో ఉంచుతారు. ఈ గదికి ఒక పక్కన పొయ్యి పెడతారు. గంధకాన్ని పొయ్యిపై వేడి చేసి, ఆ మిశ్రమాన్ని బస్తాలపై పడేలా గది మొత్తం వెదజల్లుతారు. ప్రతి గింజకు గంధకం పొడి అంటుకునేలా 12 గంటల పాటు గదిలో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. గదిలోకి వేడిమి చేరి గంధకం పొడి మొత్తం వ్యాపిస్తుంది. అనంతరం కొంచెం ఆరబెట్టి ధనియాలను ప్రత్యేకంగా 40 కిలోల బస్తాలుగా తయారు చేసి తరలిస్తుంటారు. ప్రతి మిల్లులోనూ దీనికోసం ప్రత్యేకంగా ఒక గది, పొయ్యి, మంట పెట్టేందుకు కర్రలు ఉంచుకుంటారు. ఈ గదులన్నీ చూస్తే పూర్తిగా సల్ఫర్(గంధకం)పొడితో నిండిపోయాయి. గదుల వద్ద ఈ వాసన గుప్పుమంటోంది. మిల్లుల వద్ద కర్రలు, పొయ్యి, గది మాత్రం ఎదురుగా ఉంటాయి. కానీ, గంధకం పొడిని మాత్రం దూరంగా ఉంచుతున్నారు.

ఎందుకిలా చేస్తున్నారంటే...!

ధనియాలు పండిన తర్వాత నేరుగా వినియోగదారులకు విక్రయించడం కుదరదు. నాణ్యత కానరాదు. కాస్త మిల్లుల్లో ఆడిస్తే ఫలితం ఉంటుంది. ఇక్కడే మిల్లర్లు అడ్డదారుల్లోకి వెళ్లారు. బరువు పెరిగి, రంగు బాగా కనిపిస్తే మంచి ధర పలుకుతుంది. దీంతో ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా విషాన్ని కలిపేస్తున్నారు. సగటున ఒక గదిలో 100 బస్తాల ధనియాలను 12 గంటల పాటు ఉంచి, సల్ఫర్ పొడిని కలిపితే.. తర్వాత వాటి బరువు కనీసం 20శాతం పెరుగుతుంది. ముదురు రంగులోని ధనియాలు లేత పసుపు(గంధకం) రంగులోకి మారతాయి. బరువు పెరిగినదంతా అదనపు ఆదాయమే. మరోవైపు సాధారణంగా రూ.ఎనిమిదివేలు ధర పలికే ధనియాలు- రంగు బాగుంటే రూ.తొమ్మిది వేల వరకూ కూడా పలకొచ్చు. ఒక్కో మిల్లులో రోజుకు రెండు టన్నుల వరకూ లావాదేవీలు జరుగుతుంటాయి.

● ఈ మిల్లుల్లో గంధకం కలిపే ప్రక్రియలో పని చేసే కూలీలకూ ఎక్కడా లేని విధంగా రోజుకు రూ.700 , రూ.800 కూలీ ఇస్తున్నారు. సల్ఫర్ ఉన్న గదుల్లో పని చేసిన పలువురు ఇప్పటికే అనారోగ్యానికి గురయ్యారు. కాళ్ల చర్మంపై పొక్కులు వచ్చాయి. కానీ, అధికంగా నగదు వస్తుందనే ఆశతో కూలీలు ఈ పనులకు వెళుతున్నారు. గంధకం పొడి మోతాదుకు మించి మానవ శరీరంలోకి వెళితే కడుపులో పేగులు దెబ్బతింటాయి. దీర్ఘకాలం అదే జరిగితే ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

● అనుమతులు లేవు... తనిఖీల్లోనూ దొరకరు

ఈ మిల్లుల్లో చాలా వరకూ అనుమతులు లేవు. కేవలం రేకుల షెడ్డు వేసుకుంటామంటూ అనుమతులు తీసుకున్నారు. కానీ, ఆ షెడ్ల పేరిట ధనియాల దందా నడుపుతున్నారు. ఈ విషయంపై ఏడాదిన్నర కిందట రెవెన్యూ అధికారులు విచారణ జరిపినా, నివేదిక బయటకు రాకుండా ఒత్తిళ్లు తీసుకువచ్చారు. యథాతథంగా నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండానే మిల్లులు నిర్వహిస్తున్నారు. స్థానికులు అనేకసార్లు ఫిర్యాదు చేసిన అనంతరం.. రెండు నెలల కిందట ఆహార భద్రత అధికారులు నమూనా తీసుకుని పరీక్షలు జరిపారు. ప్రమాదకరమేమీ కాదని నిర్ధరించారు. అయితే ఆ నమూనా పరీక్షలను స్థానికులు తప్పుపడుతున్నారు. ఆకస్మిక తనిఖీలు జరిపి గంధకం కలిసిన ధనియాలు పరీక్షించకుండా కేవలం మిల్లు యజమానులు ఇచ్చిన నమూనాలనే పరీక్షించారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాజకీయంగా పట్టున్న నాయకులు తలదూర్చడంతో ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

తనిఖీలు జరుపుతాం

మరోసారి తనిఖీలు చేసి, నమూనాలు పరీక్షిస్తాం. ఇది వరకూ జరిగిన పరీక్షల నమూనాలకు మిల్లర్లు ఇచ్చినవి తీసుకువెళ్లాం. ఈసారి ఆకస్మికంగా తనిఖీలు చేసి వాస్తవాలు తెలుసుకుంటాం. ఈ ప్రాంతంలోని మిల్లుల విషయమై అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– మాలకొండయ్య, ఫుడ్ ఇన్‌స్పెక్టర్

పరిమితి మించదు: మిల్లర్లు

'మేము నేరుగా గంధకం కలపడం లేదు. గంధకం కలిసిన నీళ్లను మాత్రమే ధనియాల్లో కలిసేలా చేస్తున్నాం. ఎక్కడా పరిమితికి మించకుండా చూసుకుంటున్నాం. ఇలా చేసిన కారణంగా గింజ నాణ్యతతో పాటు, పురుగు పట్టవు. ఆరు శాతం మాత్రమే అదనంగా బరువు పెరుగుతుంది. ఇళ్ల మధ్య అనుమతులు లేని మిల్లులు మూసేస్తామని మిల్లుల యాజమాన్య సంఘం ప్రతినిధి ఒక వివరణ ఇచ్చారు.

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన మాగుంట

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును ఆదివారం చెన్నైలో ఎమ్మెల్సీ, తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాలాజీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ మాగుంట సుధాకరరెడ్డి పాల్గొన్నారు.



ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాగుంట

గిడుగు సాహిత్య పురస్కారాలకు ముగ్గురి ఎంపిక

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: తెలుగు భాషా దినోత్సవం వస్తున్న సందర్భంగా జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నాగార్జున డిగ్రీ కళాశాలలో పాఠశాల స్థాయి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పలువురు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు 29వతేదీ బహుమతి ప్రదానోత్సం చేస్తారు. జిల్లాకు చెందిన సాహితీవేత్తలు కొండెపోగు డేవిడ్ లివింగ్‌స్టన్(మార్కాపురం), మద్దిరాల శ్రీనివాసులు(త్రిపురాంతకం), పి.శ్రీనివాసగౌడ్(చీరాల)ను గిడుగు సాహిత్య పురస్కారాలకు ఎంపిక చేసినట్లు సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నూనె అంకమ్మరావు, కార్యదర్శి కుర్రా ప్రసాద్‌బాబు తెలిపారు. వీరిని భాషా దినోత్సవం రోజు ఘనంగా సత్కరించనున్నామన్నారు.

నల్లమలను సందర్శించిన ఏపీసీసీఎఫ్ జాన్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: రాష్ట్ర అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(వైల్డ్‌లైఫ్) అధికారి ఏకే జాన్ ఆదివారం నల్లమల అటవీప్రాంతాన్ని సందర్శించారు. కర్నూలు జిల్లా ఆత్మకూరు అటవీ ప్రాంతంలోని పలు ప్రదేశాలను పరిశీలించి అనంతరం దోర్నాల అటవీ రేంజ్ పరిధిలోని రోళ్లపెంట బేస్ క్యాంపులో పర్యటించారు. ప్రొటెక్షన్ వాచర్లు వన్యప్రాణుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి ఎఫ్‌డీ శరవణన్ ఆయనకు వివరించారు. అనంతరం స్థానిక అటవీశాఖ కార్యాలయాన్ని, రిస్కీ వ్యానును పరిశీలించారు. ఇన్‌ఛార్జి రేంజర్ సుబ్బారావు, డీఆర్వో ప్రసాద్‌రెడ్డి, రిస్కీ వ్యాను సిబ్బంది యాకోబు, అమీర్, షిఫర్ డాగ్ పర్యవేక్షకుడు కోటేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.



వన్యప్రాణులకు మత్తునిచ్చే తుపాకుల గురించి ఏపీసీసీఎఫ్ జాన్‌కు వివరిస్తున్న ఎఫ్‌డీ శరవణన్

బతుకులు చెల్లాచెదురు



తుక్కుతుక్కు అయిన ద్విచక్ర వాహనం

(మొదటిపేజీ తరువాయి)

బత్తుల కృష్ణమూర్తి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆ మార్గంలో వెళుతున్న వారు హుటాహుటిన అక్కడకు చేరుకుని.. తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పవన్‌కుమార్, శివశంకర్, రాంబాబు, కృష్ణమూర్తిని హుటాహుటిన ఆటో ఎక్కించి ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో పవన్‌కుమార్ ప్రాణాలు కోల్పోయాడు. రాంబాబు, కృష్ణమూర్తి ఒంగోలు చేరిన తర్వాత రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన శివశంకర్ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రిమ్స్‌లో ప్రథమ చికిత్స అనంతరం ఇతడిని మెరుగైన వైద్యం నిమిత్తం నగరంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. మద్యం మత్తు, మితిమీరిన వేగం కారణంగానే ఇంతటి ఘోరం జరిగిందని పోలీసు అధికారులు చెబుతున్నారు. కొత్తపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. రెండో పట్టణ సీఐ దేవ ప్రభాకర్ దర్యాప్తు చేస్తున్నారు.



సంఘటన స్థలంలో మృతదేహం

ఆధారం కోల్పోయిన కుటుంబాలు

ఘోర రోడ్డు ప్రమాదం నాలుగు కుటుంబాల్లో చీకట్లు నింపింది. ఈ దుర్ఘటనతో ఒంగోలు భాగ్యనగర్ ప్రాంతంతో పాటు టంగుటూరు మండలం కందులూరులో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. ప్రమాదంలో మృతి చెందిన ఒంగోలు వాసులు మందపల్లి అశోక్, బత్తుల పవన్‌కుమార్ సదరు కుటుంబాల్లో ఏకైక వారసులు. దీంతో వారి కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. అశోక్ స్థానిక పీడీసీసీ బ్యాంకులో పొరుగు సేవల పద్ధతిలో అటెండర్‌గా పని చేస్తూ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్నాడు. ఇతడి మృతితో ఆ కుటుంబం ఆధారం కోల్పోయింది. పవన్ కుమార్ స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతుండగా- అతని తండ్రి రిమ్స్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఏకైక కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో ఆ కుటుంబం వేదన చెప్పనలవికాకుండా ఉంది.

కుటుంబాన్ని ఒంటరి చేసి..

కందులూరుకు చెందిన ఆలూరి రాంబాబు కారు డ్రైవరు.. భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సరదాగా నిమజ్జనం కోసం సముద్ర తీరానికి వెళుతూ ఘోర ప్రమాదం బారినపడి మృతి చెందాడు. రాంబాబు మృతితో ఆ కుటుంబం దిక్కులేనిదై పోయింది. ఇద్దరు పిల్లల భవిష్యత్తును తలచుకుని రాంబాబు భార్య కన్నీరుమున్నీరవుతోంది. ఇదే ప్రమాదంలో మృతి చెందిన బొబ్బాల కృష్ణమూర్తి ఇటీవలే బీటెక్ పూర్తిచేసి ఉద్యోగ వేటలో ఉన్నాడు. ఇతనికి తల్లి లేదు. చేతికి అందివచ్చిన కుమారుడి దుర్మరణంతో ఆ తండ్రి ఆవేదన వర్ణణాతీతం.. ఇలా రోడ్డు ప్రమాదం నాలుగు కుటుంబాల్లో అంతులేని ఆవేదనను నింపింది.

'కుంభకోణాలే బీఎస్‌ఎన్‌ఎల్ నష్టాలకు కారణం'



మాట్లాడుతున్న ఏపీ సర్కిల్ కార్యదర్శి అశోక్‌బాబు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: వరుసగా జరుగుతున్న స్పెక్ట్రం కుంభకోణాలే బీఎస్ఎన్ఎల్ సంస్థ నష్టాల్లో కూరుకుపోవడానికి ప్రధాన కారణమని ఎంప్లాయీస్ యూనియన్ ఏపీ సర్కిల్ కార్యదర్శి పి.అశోక్‌బాబు అన్నారు. మార్కాపురం కొండేపల్లి రోడ్డులోని వేంకటేశ్వర కల్యాణ మండపంలో ఆదివారం... బీఎస్ఎన్ఎల్ ఈయూ 6వ ద్వైవార్షిక మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ స్పెక్ట్రం కుంభకోణాల్లో భాజపా, కాంగ్రెస్‌లు దొందూదొందేనన్నారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో రూ.43 వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. అప్పట్లో జస్టిస్ శివరాజ్‌పాటిల్ కమిటీ స్పెక్ట్రం బిడ్డింగ్‌లో అవకతవకలు జరిగాయని నివేదిక ఇచ్చిందన్నారు. తర్వాత కాంగ్రెస్ హయాంలోనూ రూ.1.73 లక్షల కోట్ల స్పెక్ట్రం కుంభకోణం జరిగిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు మనుగడ సాగించాలంటే పార్లమెంటులో వామపక్ష బలం పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సంస్థ నష్టాలతో సంబంధం లేకుండా పే రివిజన్ చేయాలన్నారు. తెలంగాణ సర్కిల్ కార్యదర్శి జె.సంపతరావు, బీఎస్ఎన్ఎల్ జీఎం బి.చంద్రసేన, సర్కిల్ అధ్యక్షులు కె.ప్రభాకరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.నాగేశ్వరరావు, సమన్వయకర్తలు ఎండీ యాసిన్, ఆర్.ఎన్.రంగారావు, సహాయ కార్యదర్శి బి.సుబ్బారావు, గుంటూరు జిల్లా కార్యదర్శి కె.నాగేశ్వరరావు, అధ్యక్షులు బి.ఆంజనేయులు, మార్కాపురం బ్రాంచ్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, సిటు డివిజన్ కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, ఆహ్వాన కమిటీ ఛైర్మన్ వి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణంపై అ'ధనం'

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక సర్వీసులను అందుబాటులో ఉంచాయి.

ప్రైవేటు బాదుడు

ప్రత్యేక సర్వీసులు పెరిగినా ప్రయాణికుల రద్దీ కొనసాగడంతో ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు తమ ఛార్జీలను వంద శాతం పెంచాయి. హైదరాబాద్‌కు కనీస ఛార్జీ గతంలో రూ.450 కాగా, ప్రస్తుతం రూ.900 వసూలు చేస్తున్నారు. అదే సమయంలో ముందు వరస సీట్లకు ఏజెంట్లు మరో రూ.వంద వరకూ అదనంగా వసూలు చేస్తున్నారు. సెలవుల అనంతరం విధులకు హాజరయ్యేందుకు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉండటంతో అడిగినంతా ఇవ్వాల్సి వస్తోందని కొందరు ప్రయాణికులు వాపోతున్నారు.

ఆర్టీసీ వాటా 50శాతం

ప్రైవేటు ట్రావెల్స్ 100 శాతం ఛార్జీలు పెంచి ప్రయాణికులను నిలువునా దోచుకుంటుంటే.. ప్రజా రవాణాలో ప్రధాన భూమిక పోషించే ఆర్టీసీ సైతం తామేమి తక్కువ కాదన్నట్లుగా దూర ప్రాంత సర్వీసుల ఛార్జీలను 50 శాతం పెంచింది. ఒంగోలుతో పాటు చీరాల, కనిగిరి, అద్దంకి, మార్కాపురం, గిద్దలూరు, కందుకూరు తదితర డిపోల నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలకు కనీస సంఖ్యలోనే ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసిన ఆర్టీసీ- 50 శాతం మేర ఛార్జీలను పెంచింది. ప్రైవేటు ట్రావెల్స్‌తో పోల్చితే ఆర్టీసీ బాదుడు 50 శాతం కావడంతో అధికశాతం ప్రయాణికులు ఇటువైపు మొగ్గు చూపుతున్నారు. దీని అవకాశంగా తీసుకున్న ఆర్టీసీ అ'ధనపు' ఛార్జీని యథేచ్ఛగా వసూలు చేస్తోంది.

మరో వారం రోజుల పాటు..

దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు 27వ తేదీ పెద్ద సంఖ్యలో తిరుగు ప్రయాణమైనా.. వినాయక నిమజ్జనాలు తదితర కారణాలతో ఈ వారమంతా సదరు దూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల్లో కనీస ఆక్యుపెన్సీ నమోదయ్యే అవకాశాలను అంచనా వేసిన ఆర్టీసీ అధికారులు.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఈ వారమంతా ప్రత్యేక సర్వీసులను నడిపేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ముందు ప్రకటించిన సంఖ్య కంటే.. ఆదివారం మరికొన్ని సర్వీసులను అప్పటికప్పుడు ఏర్పాటు చేశామన్నారు. ఆక్యుపెన్సీని బట్టి అవసరమైతే మరిన్ని సర్వీసులను పెంచుతామని అన్నారు. ఇక ప్రయాణ ఛార్జీల పెంపుపై స్పందిస్తూ ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా కేవలం పండగ సమయాల్లో మాత్రమే ఛార్జీల్లో మార్పులు చేసుకుంటాయని చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా.. అటు ప్రైవేటు, ఇటు ఆర్టీసీ సైతం అదనపు ఛార్జీలు వసూలు చేయడంపై ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥

★ నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)

హైదరాబాద్-82, కర్నూలు-82, విజయవాడ-84, తూర్పు, పశ్చిమ గోదావరి-84, చిత్తూరు-83, నెల్లూరు - 83, విశాఖపట్నం - 79, గుంటూరు -84, ఒంగోలు - 86.

TENTH Mathematics

Polynomials

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

ప్రతిభ

Write a cubic polynomial...

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as ax + b where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the



Writer:
V. Padma Priya
Senior Teacher

polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21$c m

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకెక్కిన వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోనియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహదూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్సీలోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. ఐదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యిలతో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌ఓపీ)'గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌ఓపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్యరాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిపట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకు ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి స్వస్తి పలికింది.
- ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయిరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

జవాబులు

1-ఎ	6-ఎ	11-డి	16-ఎ	21-ఎ
2-బి	7-ఎ	12-ఎ	17-సి	22-డి
3-డి	8-బి	13-డి	18-సి	23-డి.
4-సి	9-సి	14-ఎ	19-డి	
5-బి	10-బి	15-సి	20-డి	

తెలుగు తల్లికే గర్వకారణం పద్యశాసనం

అద్దంకి, న్యూస్‌టుడే : తెలుగు తల్లి గర్వపడేలా తరువోజ తొలి తెలుగు పద్యశాసనం అద్దంకిలో బయల్పడిందని చారిత్రక పరిశోధకుడు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి అన్నారు. ఈ పద్యశాసనం వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సాహిత్య సభకు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు. పద్యశాసనంపై లఘుప్రసంగాన్ని చంద్రమౌళి చేశారు. చందవరం, అమరావతి శాసనాల మాదిరి తొలి తెలుగు పద్యశాసనం అద్దంకిలో లభించినందున దీన్ని పురావస్తుశాఖ అధికారులు గుర్తించి తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వీరవల్లి సుబ్బారావు దాతృత్వంలో ఏర్పడిన మూలనిధితో ఏటా వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మౌలాలా గురుస్వామి, ఉన్నం జ్యోతి వాసు, అద్దంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న విద్వాన్ జ్యోతి చంద్రమౌళి

ఈ నెలాఖరులోగా ఎఫ్ఏ-2 పరీక్ష

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో ఈ నెలాఖరులోగా ఎఫ్ఏ-2 పరీక్ష నిర్వహించాలని డీఈవో విజయభాస్కర్, డీసీఈబీ కార్యదర్శి హనుమంతరావు కోరారు. ఎస్ఏ-1 పరీక్ష అకడమిక్ క్యాలెండర్ ప్రకారం దసరా సెలవులకు ముందుగా జరుగుతాయన్నారు. ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసిన సిలబస్ ఆ పరీక్షలో ఉంటుందన్నారు. విద్యార్థులను సంసిద్ధులను చేయాలని కోరారు. డీసీఈబీకి చెల్లించాల్సిన కాంట్రిబ్యూషన్‌ను ప్రైవేటు పాఠశాలల వారు ఈ నెల 31లోగా చెల్లించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుందన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్–అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూంది, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా (Star Maa): **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐపీ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షాలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

వేసవి దుక్కులు: వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

అంతరపంటలు: ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్శిస్తుంది.

ఎర పంటలు: ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.



చేనులో అమర్చిన పంగల కర్రలు

పంగల కర్రల ఏర్పాటు: పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

పశువుల పేడ, మూత్రం వాడకం: పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం: మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.

–న్యూస్‌టుడే, పొదిలి

అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.



పల్లాకు తెగులు సోకిన పైరు

పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

గణపతి బప్పా మోరియా!


కొత్తపట్నం: తీరంలో చిట్టి గణపయ్యలతో చిన్నారులు


బొజ్జ గణపయ్యకు భక్తుల వీడుకోలు

గణేష్ మహరాజ్‌కీ జై... గణపతి బప్పా మోరియా... అంటూ భక్తుల జయ జయధ్వానాలతో కొత్తపట్నం, పాకల పల్లెపాలెంలోని సముద్ర తీరాలు మిన్నంటాయి. ఆయా ప్రాంతాల్లోని మండపాల్లో కొలువుదీరిన విఘ్నాధిపతి... మూడు రోజుల పాటు పూజలందుకుని నిమజ్జన వేడుకకు తరలివెళ్లాడు. ఈ సందర్భంగా యువకులు నృత్యాలతో అలరించారు. గులాములు చల్లుకుంటూ సందడి చేశారు. మహిళలు, పిల్లలు ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు.

– న్యూస్‌టుడే బృందం


బుల్లి వినాయకులతో బుడతలు


నిమజ్జనోత్సాహం...


నిమజ్జనానికి ముందు పూజలందుకుంటున్న బొజ్జ గణపయ్య


త్రిపురాంతకంలో గణనాథుడి ఊరేగింపు


లంబోదరునికి జేజేలు...


చీరాల: జేజే కాంప్లెక్స్ వద్ద లంబోదరుడి నగరోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, చిన్నారులు


గుండ్ల బ్రహ్మేశ్వర జలాశయంలో క్రేన్ సాయంతో గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న పోలీసులు, సిబ్బంది


నిమజ్జనానికి గణనాథుడిని తీసుకువస్తున్న దృశ్యం


మంగమూరు రోడ్డు విన్నకోట వారి వీధిలో మూడు అడుగుల మట్టి గణపతి


చినగంజాం: సోపిరాల తూర్పుబజారులో ముగ్గులో ఒదిగిన ఏకదంతుడు


వేటపాలెం: ఆమోదగిరిపట్నంలో మంచుతో తీర్చిదిద్దిన శివలింగం


కొత్తపట్నం తీరంలో...



సింగరాయకొండ: పాకల పల్లెపాలెంలో ఏకదంతుల ఊరేగింపు సందడి


కొత్తపట్నం తీరానికి తరలివస్తున్న గణనాథులు


కొత్తపట్నం తీరంలో భక్తుల కోలాహలం

సైకత కళ... భళా

- పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు
- బాలల మదిలో మెదలడమే లక్ష్యం
- శిల్పి తరణిప్రసాద్



శ్రీకాకుళం జిల్లా ఎల్ఎన్‌పేట మండల కేంద్రానికి చెందిన తరణి ప్రసాద్ మిశ్రా (39) చేతుల్లో ఇసుక కూడా అందమైన శిల్పంగా మారుతుంది. అది దృష్టి మరల్చనివ్వని రీతిలో నయనానందం చేస్తుంది. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆయన ఒంగోలు వచ్చి మరో అద్భుతానికి తెర తీశారు. అంజయ్యరోడ్డులోని ఒగ్గులగుంటలో ప్రకాశం జిల్లా ఎన్విరాన్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు జి.వీరభద్రచారి ఆధ్వర్యాన బీసీ సంక్షేమ సేవాసమితి సహకారంతో ఏర్పాటు చేసిన గణపతి మండపానికి ఈ ఏడాది ఓ గుర్తింపు తీసుకొచ్చారు. ఆయన తనదైన శైలిలో ఆవిష్కరించిన 15 అడుగుల పొడుగు, నాలుగు అడుగుల ఎత్తయిన సైకత విఘ్నేశ్వరుని రూపం జిల్లాలోనే ప్రత్యేక ఆకర్షణగా మారింది. శయన భంగిమలోని గణనాథుడు అందరినీ ఆకట్టుకుంటున్నాడు. ఈ శిల్పం మనస్సును ఆనందింపచేయడమే కాదు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదకారి అని, అదే తన ప్రథమ సిద్ధాంతమని తరణి ప్రసాద్ చెప్పారు. శయన గణపతి శిల్పాన్ని రూపొందించడానికి ఒంగోలు వచ్చిన ఆయన తన మనోభావాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

–న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతిక విభాగం



జిల్లా కేంద్రంలో తరణి ప్రసాద్ చేతిలో రూపు దిద్దుకున్న సైకత శిల్పం

మొదటిసారి 2 అడుగులు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందని అంతా భావిస్తున్న తరుణంలో 2000 సంవత్సరంలోనే... నేను విభిన్నమైన ఆలోచన చేశాను. అప్పటికింకా మట్టి విగ్రహాల రాక ప్రారంభం కాలేదు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఆర్ట్స్ చదువుకున్న నాకు అప్పటికే సైకత శిల్ప కళలో ప్రవేశం ఉంది. మా జిల్లాలోని వంశధార ఒడ్డున, సముద్రప్రాంతంలో అనేక ప్రయోగాలు చేశాను. వీటిలో శివలింగాల నుంచి, అక్షరాలు, అమ్మ ప్రేమ వరకు అనేక అంశాలకు అర్థవంతమైన శిల్పాలుగా ప్రతిరూపం ఇచ్చాను. ఈ స్ఫూర్తితో మొదటి సారిగా మా ఎల్ఎన్‌పేటలో రెండు అడుగుల ఎత్తయిన ఇసుక విఘ్నేశ్వరుడిని రూపొందించాను. ప్రశంసలు వచ్చాయి. ఈ కళలో మరింత ప్రావీణ్యం సంపాదించాలని ముందుకు సాగాను.

గట్టిగా నొక్కడమే కళ

సాధారణంగా మేము తయారు చేసే ఇతర సైకత శిల్పాలను 3 రోజులుంచి తీసేస్తాం. కానీ... గణేష్‌ది అలా కాదు కదా. 9 రోజులు ఉండాలి. దీనికోసం మామూలుగా కంటే అత్యంత నైపుణ్యంతో వీటిని తయారు చేయాలి. మేం కేవలం, ఇసుక నీరు మాత్రమే వాడతాం. వాటిని కలిపే పాళ్లు, కలిపిన తరువాత నిలువ ఉంచే సమయం తయారీకి చాలా ముఖ్యం. ఇసుకను గట్టిగా జిగురు పదార్థంలా మారేలా కలుపుతూ, క్రమంగా ఆకారం తీసుకు వస్తాం. ఇక్కడ వచ్చిన ఆకారంపై పీడనం (ఒత్తిడి) కలిగేలా నొక్కుతాం. ఈ నొక్కే విధానంలోనే అసలైన నిర్మాణ రహస్యం ఉంది. మన చేతిలో వేళ్లవారీ బలం ప్రయోగించడం, దాన్ని సైకత ఆకారంపై వాడే సమయంలో, ఏ వేలిలో ఎంత ఒత్తిడి పనిచేయాలనేది ఇక్కడ ముఖ్యం. కొద్దిగా సాధన ఉంటే చాలు. ఎవరైనా ఇట్టే పట్టేస్తారు.

4 ట్రక్కులు- 2 టన్నులు

ఒంగోలు అంజయ్యరోడ్డులోని ఒగ్గులగుంటలో చేసిన శయన సైకత విఘ్నేశ్వరుని తయారీకి కేవలం 24 గంటలు సమయం తీసుకున్నా. దీని కోసం 4 ట్రక్కులు- 2 టన్నుల ఇసుక పట్టింది. నిర్వాహకులు కూడా మంచి విశాలమైన ప్రదేశంలో అంతా చూసే విధంగా దీన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకం. దీని నిమజ్జనం కూడా చాలా సులభం. నీళ్లద్వారా ఆకారాన్ని కరిగించేయవచ్చు. వచ్చిన ఇసుకను ఇంటి నిర్మాణాలకు వాడితే, ప్రకృతి రక్షణకు పాటుపడినందుకు మనకి స్వామి ఆశీస్సులు మరింతగా లభిస్తాయి.

చిన్నారుల్లో ఆలోచన

ఇసుకతో శిల్పం అనగానే పెద్దవారంతా... ఎలా చేశారోనని చూడటానికి వస్తారు. వారితో పాటు పాఠశాలల చిన్నారులు, ఉపాధ్యాయులు కూడా దీనిని ఒక పర్యావరణ పరిరక్షణ అంశంగా చూసేందుకు వస్తారు. వెయ్యి మంది విద్యార్థులు చూశారనుకోండి. వారిలో కనీసం 20 శాతం మంది మదిలోనైనా ప్రకృతి పట్ల ప్రేమ బలంగా నాటుకుంటుంది. దాని కోసమే నా తపన. అదే నాలక్ష్యం.

వంశధార ఒడ్డున...



ప్రసాద్ చేసిన ఇసుక లింగం



కార్యశాలకు డ్వామా పీడీ పోలప్ప

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం పనుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కేంద్ర బృందం కర్ణాటకలోని మైసూర్‌లో రెండు రోజులపాటు నిర్వహించనున్న కార్యశాలకు డ్వామా పీడీ పోలప్ప హాజరుకానున్నారు. ఆ మేరకు ఆయన ఆదివారం రాత్రి మైసూరు బయలుదేరి వెళ్లారు. రాష్ట్రం నుంచి మొత్తం ఆరు జిల్లాలకు చెందిన డ్వామా పీడీలు కార్యశాలకు హాజరుకానున్నారు.

స్కూల్ అసిస్టెంట్లకే ఆ పదోన్నతులివ్వాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఎంఈవోలు, డైట్, జూనియర్ లెక్చర్లుగా స్కూల్ అసిస్టెంట్లకు మాత్రమే పదోన్నతులు కల్పించాలని స్కూల్ అసిస్టెంట్ల జిల్లా కార్యవర్గ సమావేశంలో డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జీఎస్ఆర్ సాయి మాట్లాడారు. స్కూల్ అసిస్టెంట్లకు మాత్రమే ఆ పోస్టులు ఇచ్చేలా సర్వీసు నిబంధనలు రూపొందించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శరత్‌బాబు మాట్లాడుతూ అప్‌గ్రేడెడ్ ఉన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి మండపంలో జూనియర్ కళాశాలలను ప్రారంభించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు చింతల సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా పరిషత్తు యాజమాన్యాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రమే ఉమ్మడి సర్వీసు నిబంధనలు వర్తింపజేయాలన్నారు. సీపీఎస్ సమస్యపై సెప్టెంబరు ఒకటో తేదీ నిర్వహించే మిలీనియం మార్చ్‌కు మద్దతు ప్రకటించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వి. రమణకుమార్, రాష్ట్రకార్యదర్శి తిరుపతి, సుబ్బారావు, వాసుదేవ మూర్తి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా టెన్నిస్ వాలీబాల్ పోటీలు

❖ బాలికల విభాగంలో ప.గో., బాలుర విభాగంలో చిత్తూరు జయకేతనం

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు): ఉప్పుగుండూరు జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఉత్సాహంగా సాగుతున్న రాష్ట్రస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. లీలావతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. చివరి రోజున అన్ని జట్లు విజయం కోసం హోరాహోరీగా తలపడడంతో... అన్ని మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగాయి. పోటీలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. అనంతరం నిర్వహించిన ముగింపు వేడుకకు జిల్లా పరిషత్ ఛైర్మన్ ఈదర హరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టెన్నిస్ వాలీబాల్ క్రీడ కొత్తగా ఉందన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. నాగులుప్పలపాడు ఎస్సై అజయ్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి పోటీలను ఘనంగా నిర్వహించారని అభినందించారు. క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. నిర్వాహక సంస్థ ప్రతినిధి లీలావతి మాట్లాడుతూ... పోటీల నిర్వహణకు గ్రామస్థులు మంచి సహకారం అందించారన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి ఏసయ్య కుమార్, ఉప్పుగుండూరు, ఒమ్మెవరం సర్పంచులు పెద్దబ్బాయి, సులోచన, ఒమ్మెవరం ఎంపీటీసీ సభ్యులు నల్లూరి డానియేలు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సాధినేని జగన్మోహన్‌రావు, పాలపర్తి రత్నాకర్, పిడిసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ పాలపర్తి సుభాస్కరరావు, టెన్నిస్ వాలీబాల్ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డేవిడ్, సాంబశివరావు, వివిధ జిల్లాల సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

విజేతలు వీరే...

❖ అండర్ - 21 బాలుర విభాగంలో చిత్తూరు (ప్రథమ), పశ్చిమ గోదావరి (ద్వితీయ), విజయనగరం (తృతీయ); బాలికల విభాగంలో పశ్చిమ గోదావరి (ప్రథమ), చిత్తూరు (ద్వితీయ), ప్రకాశం (తృతీయ) విజయం సాధించాయి.

❖ అండర్ - 14 బాలుర విభాగంలో విజయనగరం (ప్రథమ), తూర్పు గోదావరి (ద్వితీయ), పశ్చిమ గోదావరి (తృతీయ); బాలికల విభాగంలో చిత్తూరు (ప్రథమ), అనంతపురం (ద్వితీయ), పశ్చిమ గోదావరి (తృతీయ) జట్లు గెలుపొందాయి.



అండర్-21 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి అందుకుంటున్న చిత్తూరు జట్టు



అండర్-21 బాలికల విభాగంలో తృతీయ బహుమతి అందుకుంటున్న ప్రకాశం జట్టు



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి దేవాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి. విశాఖ నక్షత్రం, సప్తమి తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం, 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకూ ఆలయశుద్ధికి దర్శనాలు నిలిపివేస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తారని వేదపండితులు వంగల హరి శంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు.– న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి)